## మాటల్లో మార్పు...చేతల్లో మానవత్వం
## కేరళలో మోదీ పిలుపు



» గుజరాత్ నుంచి మొదలైన విజయం... కేరళలోనూ అదే సీన్ రిపీట్ అవుతుందన్న ప్రధాని **2లో**

# సిటీటైమ్స్
తెలుగు దినపత్రిక

## WHO నుంచి వైదొలిగిన అమెరికా

రూ.2వేల కోట్లు బకాయిపడిన అగ్రరాజ్యం
సిటీటైమ్స్, నెట్‌వర్క్ ; అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్‌వో (WHO) నుంచి యూఎస్ (US) అధికారికంగా వైదొలిగింది.



**2లో**

హైదరాబాద్ (తేదీ) 24-01-2026 (వారం) శనివారం | సంపుటి: 26 | సంచిక: 24 | | పేజీలు 10 | వెల రూ.3 |

Epaper Hyderabad | Adilabad | Rangareddy | Nalgonda | Medak | Mahaboobnagar | Karimnagar | Warangal | Khammam | Nizamabad citytimesdaily.com


## వాట్సాప్ గ్రూపులే ఉచ్చు..
# కోట్ల మోసాలు

» సైబరాబాద్ సీపీ అలర్ట్‌తో వెలుగులోకి వచ్చిన సైబర్ నేరాలు



**సైబరాబాద్, జనవరి 23 (సిటీటైమ్స్):**
సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులు, నకిలీ మొబైల్ యాప్‌లే ఆయుధాలుగా కోట్ల రూపాయలు దోచుకుంటున్న సైబర్ నేరగాళ్లకు సైబరాబాద్ పోలీసులు ఉక్కుపాదంతో చెక్ పెట్టారు. సైబరాబాద్ సీపీ పర్యవేక్షణలో సైబర్ క్రైమ్ పోలీసులు వారం రోజుల వ్యవధిలో 14 కీలక కేసులను ఛేదించి, దేశంలోని పలు రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న 23 మంది నిందితులను అరెస్టు చేయడం సంచలనంగా మారింది. ఆన్‌లైన్ ట్రేడింగ్, పార్ట్‌టైం జాబ్, డిజిటల్ అరెస్ట్, లోన్, ఉద్యోగ మోసాల రూపంలో అమాయకుల్ని మోసం చేస్తున్న ముఠాల గుట్టును పోలీసులు పూర్తిగా విప్పారు.

తరువాయి 2లో

## బీఆర్ఎస్ హయాంలో
# ‘ట్యాపింగ్ రాజ్యం’

### గత ప్రభుత్వ హయాంలో ఫోన్లు మాట్లాడాలంటే భయం: టిపిసిసి ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్



» సొంత పార్టీ నేతల ఫోన్లకూ ట్యాపింగ్ చేశారన్న ఆరోపణ
» ప్రతిపక్షాలు, నటులు, వ్యాపారులు... ఎవ్వరూ మినహాయింపు కాదన్న కాంగ్రెస్
» ‘547 మంది ఫోన్లు ట్యాప్’ అంటూ సంచలన వ్యాఖ్యలు
» కేటీఆర్, హరీశ్‌లపై డీజీపీకి ఫిర్యాదు
» కక్షసాధింపు కాదు... చట్ట ప్రకారమే విచారణ: కాంగ్రెస్ స్పష్టం

**హైదరాబాద్, జనవరి 23 (సిటీటైమ్స్):**
బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ‘ట్యాపింగ్ రాజ్యం’గా మారిందని కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు చేసింది. ఫోన్లు మాట్లాడాలంటే భయపడే పరిస్థితి అప్పట్లో ఉందని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ప్రతిపక్ష నేతలే కాదు, సొంత పార్టీ నేతల ఫోన్లను కూడా ట్యాప్ చేసిన ఘనత బీఆర్ఎస్‌దేనని ఆయన విమర్శించారు. హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ‘‘మేం కక్షసాధింపు రాజకీయాలు చేస్తే బీఆర్ఎస్ నేతలు ఇప్పటికే జైళ్లలో ఉండేవారు. చట్టం ప్రకారమే కేసుల దర్యాప్తు జరుగుతోంది’’ అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఫోన్లు మాట్లాడాలంటే భయపడాల్సి వచ్చేదని, నక్సల్స్ పేరుతో తన ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని అధికారులే చెప్పారని మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడించారు. ‘‘నటులు, వ్యాపారులు ఏమైనా తీవ్రవాదులా? ఎందుకు వారి ఫోన్లు ట్యాప్ చేశారు? కవిత బయటపెట్టిన అంశాలకు ఆధారాలు ఇవ్వాలి. మొత్తం 547 మంది ఫోన్లను ట్యాప్ చేశారని అధికారులు చెబుతున్నారు’’ అని అన్నారు. హైదరాబాద్ భూములను ప్రైవేట్ వ్యక్తులకు అక్రమంగా కట్టబెట్టిన వ్యవహారాలు కూడా ఒక్కొక్కటిగా బయటపడతాయని హెచ్చరించారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కూడా తీవ్రంగా స్పందించారు.

తరువాయి 2లో

## నాటి టిజెఎఫ్ ఉద్యమ స్ఫూర్తిని
# మరోసారి ప్రదర్శించాలి

» తెలంగాణలో చంద్రబాబు పవన్ కల్యాణ్ లకు పనేంటీ?
» తెలంగాణ అస్థిత్వాన్ని కాపాడుకుందాం
» ఆంధ్రా పార్టీల పెత్తనం సాగనివ్వం
» టియుడబ్ల్యూజె అధ్యక్షుడు అల్లం నారాయణ
» తెలంగాణ స్వభావాన్ని కోల్పోతే మనుగడ కష్టం
» మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



తరువాయి 2లో

## విగ్రహావిష్కరణ వద్ద గొడవ...
# జనగామలో రాజకీయ హంగామా

» మంత్రి సీతక్క పర్యటనలో కాంగ్రెస్–బీఆర్ఎస్ నేతల మధ్య తోపులాట
» ‘పల్లా గో బ్యాక్’ నినాదాలతో ఉద్రిక్తంగా మారిన వాతావరణం
» కొబ్బరికాయ కొట్టడంపై వివాదం... రంగంలోకి పోలీసులు



తరువాయి 2లో

# సింగరేణిలో సోలార్ కుంభకోణం




» టెండర్లు మార్చి అనుకున్నవారికే లబ్ధి: మాజీ మంత్రి హరీశ్‌రావు
» దేశంలో రూ.3 కోట్లు... తెలంగాణలో రూ.5 కోట్లకు పైగా ఖర్చు
» అదనంగా భూములు ఇచ్చి రూ.214 కోట్ల భారం మోపారని ఆరోపణ

**హైదరాబాద్, జనవరి 21,(సిటీ టైమ్స్):**

**హైదరాబాద్, జనవరి 23 (సిటీటైమ్స్):**
సింగరేణి సంస్థలో సోలార్ విద్యుత్ ప్రాజెక్టుల పేరుతో భారీ కుంభకోణం జరిగిందంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపణలు చేశారు. దేశవ్యాప్తంగా ఒక మెగావాట్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి సగటున రూ.3 కోట్ల వ్యయం ఉంటే, తెలంగాణలో మాత్రం అదే పనికి రూ.5 కోట్లకు పైగా చెల్లించారని లెక్కలతో వెల్లడించారు. సింగరేణిలో ఏర్పాటు చేసిన 107 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టుల్లో టెండర్ నిబంధనలను కఠినతరం చేసి, ఎంఎస్‌ఎంఈలకు అవకాశం లేకుండా చేశారని, మూడు భాగాలుగా కాకుండా ఒకేసారి టెండర్లు పిలిచి అనుకున్న సంస్థలకే లబ్ధి చేకూర్చారని విమర్శించారు.

తరువాయి 2లో

## సిట్ విచారణలో నేనే ‘రావు’
# మిగతా రావులెక్కడ?

» ఫోన్ ట్యాపింగ్‌పై ‘లీకుల రాజకీయం’ అంటూ ప్రభుత్వంపై ఘాటు విమర్శ
» నటుల పేర్లు, ఫిర్యాదులపై ఆధారాలడిగిన మాజీ మంత్రి
» “మీ ప్రశ్నలకు నీళ్లు నమిలారు” అంటూ సిట్‌పై సెటైర్
» మీడియాకు విజ్ఞప్తి... కుటుంబాల్ని టార్గెట్ చేయొద్దు; కేటీఆర్



**హైదరాబాద్, జనవరి 23 (సిటీటైమ్స్):**

**ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ పేరుతో ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకు కథాచిత్రాలు నడుపుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. సిట్ విచారణ ముగిసిన అనంతరం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, “ఇవాళ్టి విచారణలో నేను తప్ప ఇంకెవ్వరు ‘రావులు’ లేరు. మరి ఇన్ని రోజులుగా చెప్పిన మిగతా రావులెక్కడ?” అంటూ ప్రభుత్వ కథనాలపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సిట్ విచారణకు పూర్తిగా సహకరించానని స్పష్టం చేసిన కేటీఆర్, విచారణ కంటే లీకులపైనే ఈ ప్రభుత్వం ఎక్కువ దృష్టి పెడుతోందని ఆరోపించారు.**

**లీకుల మీద నడిచే ప్రభుత్వం**
“ఇది లీకుల వీరుల ప్రభుత్వం. విచారణ పూర్తయ్యేలోపే ఏం జరగలేదో కూడా మీడియాకు వండి వార్చేస్తున్నారు. హీరోయిన్ల పేర్లు, నటుల ఫిర్యాదులంటూ దుష్ప్రచారం చేశారు. అవి నిజమా కాదా అని సిట్ అధికారులనే అడిగాను. మేమెప్పుడూ అలాంటి వివరాలు మీడియాకు చెప్పలేదని వాళ్లే స్పష్టం చేశారు” అని కేటీఆర్ తెలిపారు. అడ్డగోలు లీకులను నమ్మి తప్పుడు వార్తలు ఇవ్వొద్దని మీడియా సంస్థలకు విజ్ఞప్తి చేశారు.

**నటులు ఎవరు? ఫిర్యాదులెక్కడ?**
ఫోన్ ట్యాపింగ్‌పై ఆరోపణలు చేస్తున్నప్పుడు నటుల పేర్లు ఎందుకు తెచ్చారని, అసలు ఎవరు ఫిర్యాదు చేశారని సిట్‌ను ప్రశ్నించినట్లు కేటీఆర్ వెల్లడించారు. “నా ప్రశ్నలకు సూటిగా సమాధానం ఇవ్వకుండా ఏవో కొన్ని పేర్లు చెప్పి... వాళ్లు తెలుసా అని అడిగారు. ఆధారాల్లేని ఆరోపణలతో ప్రజల్లో గందరగోళం సృష్టించడమే లక్ష్యంగా కనిపిస్తోంది” అని వ్యాఖ్యానించారు.

తరువాయి 2లో

## మెడికల్ సీటు.. ‘దివ్యాంగుల కోటా’ కోసం పాదం నరుక్కున్న విద్యార్థి

**డాక్టర్ కావాలని కలలు కనే విద్యార్థులు.. వాటిని సాకారం చేసుకునేందుకు కృషి, పట్టుదలతో ప్రయత్నిస్తారు. కానీ, ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఓ విద్యార్థి మాత్రం వక్రమార్గాన్ని ఎంచుకున్నాడు. రెండు సార్లు నీట్ (NEET) ప్రవేశ పరీక్ష రాసి విఫలమైన అతడు.. దివ్యాంగుల కోటాలో తేలికగా సీటు (MBBS Seat) పొందవచ్చని భావించి తీవ్ర చర్యకు దిగాడు.**

తరువాయి 10లో



# అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం

» ప్రజా పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమం
» ఇందిరమ్మ స్ఫూర్తితో రేవంత్ పాలన
» ఐదు మున్సిపాలిటీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం
» మున్సిపల్ ఎన్నికల్లో సర్వేలన్ని కాంగ్రెస్ కే అనుకూలం
» సమిష్టిగా పని చేసి మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురేయండి
» రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి



పటాన్‌చెరు, జనవరి 23 (సిటీటైమ్స్):
సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి అన్నారు. శుక్రవారం పటాన్ చెరు నియోజకవర్గంలోని ముత్తంగి పీఎస్ఆర్ గార్డెన్స్ లో ఇంద్రేశం, ఇస్నాపూర్ మున్సిపాలిటీలు, జిన్నారం ఎస్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో గుమ్మడిదల, జిన్నారం, గడ్డపోతారం మున్సిపాలిటీల కాంగ్రెస్ సన్నాహక సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్, పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.

తరువాయి 2లో

## సెలబ్రిటీలకైతే వేరే న్యాయమా?
### – కోర్టు సూటి ప్రశ్న

» దగ్గుబాటి వెంకటేశ్, రాణా, సురేశ్, అభిరామ్‌పై కేసులు
» వ్యక్తిగత హాజరుకే ఆదేశం... ఎన్‌బీడబ్ల్యూ హెచ్చరిక
» డెక్కన్ కిచెన్ కూల్చివేతపై ఆరోపణలు
» పోలీసుల ఆలస్యం, కోర్టు ఆగ్రహం
» 05-02-2026కి తుది అల్టిమేటం



**హైదరాబాద్, జనవరి 23 (సిటీటైమ్స్):**
సెలబ్రిటీ హోదా చట్టానికి మించినదా? అన్న ప్రశ్నను నేరుగా న్యాయస్థానం ఎదుట నిలబెట్టిన కేసుగా డెక్కన్ కిచెన్ కూల్చివేత వ్యవహారం మారింది. టాలీవుడ్‌కు చెందిన దగ్గుబాటి వెంకటేశ్, రాణా, నిర్మాత సురేశ్, అభిరామ్‌లపై నమోదైన కేసుల్లో నాంపల్లి కోర్టు కఠిన వైఖరి ప్రదర్శించింది.

తరువాయి 2లో

# వాట్సాప్ గ్రూపులే ఉచ్చు.. కోట్ల మోసాలు

మొదటి పేజీ తరువాయి

**––ట్రేడింగ్ మోసాలే ప్రధాన టార్గెట్**

సైబర్ నేరాల్లో అత్యధికంగా ట్రేడింగ్ మోసాలే చోటుచేసుకుంటున్నాయని దర్యాప్తులో తేలింది. మొత్తం 14 కేసుల్లో ఆరు కేసులు ట్రేడింగ్ మోసాలకు సంబంధించినవే కాగా, ఈ కేసుల్లోనే 11 మంది నిందితులు అరెస్టయ్యారు. వాట్సాప్ గ్రూపుల్లో స్టాక్ మార్కెట్ నిపుణులుగా నటిస్తూ ఖచ్చితమైన లాభాలు వస్తాయంటూ నమ్మించి, నకిలీ ట్రేడింగ్ యాప్‌లు డౌన్‌లోడ్ చేయించి, బాధితుల ఖాతాల నుంచి కోట్ల రూపాయలు లూటీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. "సెబీ అనుమతి ఉంది, ఎఫ్ఐఐ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్" అంటూ తప్పుడు హామీలతో వల వేయడం ఈ ముఠాల సాధారణ పద్ధతిగా వెల్లడైంది.

**––₹2.90 కోట్ల ట్రేడింగ్–ఐపీఓ స్కామ్ గుట్టు**

ఈ దర్యాప్తులో అత్యంత కీలకంగా ₹2.90 కోట్ల ట్రేడింగ్, ఐపీఓ మోసం వెలుగులోకి వచ్చింది. నకిలీ పెట్టుబడి క్లబ్ పేరుతో బాధితుడిని మోసగాళ్లు వలలోకి లాగి, వర్చువల్ లాభాలు చూపిస్తూ అనేక బ్యాంకు ఖాతాలు, యూపీఐ ఐడీలకు డబ్బులు బదిలీ చేయించారు. ఈ కేసులో శివకాంత్ రాజు దాట్ల, సూర్య భగవాన్ మోరపాక అనే ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. మోసపోయిన డబ్బును కమిషన్ కోసం స్వీకరించి ఇతర ఖాతాలకు మళ్లించినట్లు విచారణలో తేలింది.

**'డిజిటల్ అరెస్ట్' పేరుతో వృద్ధురాలికి మోసం**

డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లో 74 ఏళ్ల వృద్ధురాలిని భయభ్రాంతులకు గురి చేసి ₹56.50 లక్షలు దోచుకున్న ఘటన కూడా సైబరాబాద్ పరిధిలో వెలుగుచూసింది. టెలికాం అధికారులు, ముంబై పోలీసులు, ఆర్‌బీఐ అధికారులుగా నటిస్తూ వాట్సాప్ వీడియో కాల్స్ ద్వారా బెదిరింపులకు పాల్పడి, నకిలీ ఆర్‌బీఐ నోటీసులు పంపి డబ్బులు వసూలు చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ కేసులో కేసన మాణిక్యరావు, కేసన లక్ష్మీ నందిని అనే ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు.

**––బాధితులకు ఊరట...రిఫండ్ల దిశగా చర్యలు**

సైబర్ క్రైమ్ కేసుల్లో అరెస్టులకే పరిమితం కాకుండా, బాధితులకు న్యాయం చేయడంపై కూడా సైబరాబాద్ పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇప్పటివరకు 70 కేసుల్లో 354 రిఫండ్ ఆర్డర్లు పొందగా, రూ.1.06 కోట్లకుపైగా మొత్తాన్ని బాధితులకు తిరిగి చెల్లించే ప్రక్రియ కొనసాగుతోంది. ఇది సైబర్ నేరాలపై పోలీసుల కట్టుదిట్టైన దృక్పథానికి నిదర్శనంగా నిలుస్తోంది.

**––సైబరాబాద్ సీపీ హెచ్చరిక**

సైబర్ నేరగాళ్ల కొత్త కొత్త మాయాజాలాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబరాబాద్ పోలీసులు స్పష్టం చేస్తున్నారు. వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూపుల ద్వారా వచ్చే పెట్టుబడి ఆఫర్‌లను నమ్మవద్దని, అధిక లాభాల హామీలు ఎప్పుడూ మోసమేనని సీపీ స్థాయిలో హెచ్చరికలు జారీ అయ్యాయి. పోలీసులు, ఆర్‌బీఐ, ఈడీ వంటి సంస్థలు ఫోన్ లేదా వీడియో కాల్స్ ద్వారా అరెస్టులు, ఖాతా ధృవీకరణలు చేయవని స్పష్టం చేశారు. ఏ చిన్న అనుమానం వచ్చినా వెంటనే 1930 నంబర్‌కు లేదా cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ నేరగాళ్లకు భయం పుట్టించేలా, ప్రజలకు భరోసా కల్పించేలా సైబరాబాద్ సీపీ నేతృత్వంలో సాగుతున్న ఈ ఆపరేషన్... రానున్న రోజుల్లో మరింత కఠినంగా కొనసాగనుందన్న సంకేతాలను పోలీసుల చర్యలు స్పష్టంగా చూపిస్తున్నాయి.



## బీఆర్ఎస్ హయాంలో 'ట్యాపింగ్ రాజ్యం'



మొదటి పేజీ తరువాయి

'జైలుకు వెళ్లాలనే ఆతృత బీఆర్ఎస్ నేతల్లో కనిపిస్తోంది. తెలంగాణలో ఎన్నికలంటే డబ్బులు, ప్రలోభాలు అన్న స్థితిని బీఆర్ఎస్ తీసుకొచ్చింది. మీరు చేసిన పాపాలపై ఐదేళ్లు విచారణ చేసినా సరిపోదు. మేమెప్పుడూ రాజకీయ కక్ష సాధింపుకు పాల్పడలేదు'' అని వ్యాఖ్యానించారు. డ్రోన్ కేసులో రేవంత్‌రెడ్డిని జైలుకు పంపిన తీరు, ప్రొఫెసర్ కొదండరామ్ అరెస్టును ఆయన గుర్తుచేశారు. ఫోన్ ట్యాపింగ్ విచారణ సందర్భంగా పోలీసు అధికారులను బెదిరించారని ఆరోపిస్తూ మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేశారు. సిట్ విచారణను అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. మొత్తంగా బీఆర్ఎస్ పాలనలో ప్రజాస్వామ్యంపై భయపు నీడ పడిందన్న ఆరోపణలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఫోన్ల ట్యాపింగ్ ఆరోపణలపై సిట్ దర్యాప్తు ఎటువంటి మలుపు తిరుగుతుందన్నదానిపై రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది.

## సింగరేణిలో సోలార్ కుంభకోణం

మొదటి పేజీ తరువాయి

ఒక్క మెగావాట్‌కు రూ.5.04 కోట్ల వరకు చెల్లించడంతో పాటు, అదనంగా సింగరేణి భూములు కూడా కేటాయించడంతో సంస్థపై మొత్తం రూ.214 కోట్ల మేర భారం పడిందని తెలిపారు. మరో ప్రాజెక్టులో అయితే మెగావాట్‌కు రూ.7 కోట్ల వరకు ఖర్చు చేసిన ఉదాహరణలున్నాయని పేర్కొన్నారు. టెండర్ బిడ్లు తెరవడాన్ని పలు మార్లు వాయిదా వేయడం, సంబంధిత సంస్థలతో కీలక వ్యక్తుల భేటీలు జరగడం అనుమానాలకు తావిస్తున్నాయని హరీశ్‌రావు అన్నారు. బొగ్గు రంగంలో అవకతవకలపై ప్రశ్నలు లేవనెత్తిన తర్వాతే సమీక్షలు మొదలయ్యాయని, సింగరేణిలో జరిగిన ప్రతి రూపాయి ఖర్చుపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# నాటి టిజెఎఫ్ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి ప్రదర్శించాలి

మొదటి పేజీ తరువాయి





**కుత్బుల్లాపూర్, సిటీటైమ్స్:**

తెలంగాణలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ లకు పనేముందనీ తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకుందామని, అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణను మళ్లీ వెనక్కి పోనివ్వబోమని, మన అస్థిత్వాన్ని, సంస్కృతిని కాపాడుకోవడానికి జర్నలిస్టులు సిద్ధంగా ఉండాలని తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షుడు అల్లం నారాయణ పిలుపునిచ్చారు. హైదరాబాద్ మనదని, తెలంగాణ మనదని స్పష్టం చేస్తూ.. ఇక్కడ మళ్లీ ఆంధ్రా నాయకుల చక్రాలు తిప్పడం సాగదని ఆయన హెచ్చరించారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ సూరారంలో టిలిప్ హోటల్ హోటల్ లో జరిగిన కుత్బుల్లాపూర్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ యూనియన్ కుత్బుల్లాపూర్ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారణ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి తెలంగాణ జాయింట్ ఫోర్స్ (టిజెఎఫ్) ఉద్యమ స్ఫూర్తిని మరోసారి ప్రదర్శించాల్సిన సమయం వచ్చిందని అల్లం నారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

**––ఆంధ్రా పార్టీలకు ఇక్కడ పనేంటి?:**

చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ వంటి నాయకులకు తెలంగాణలో ఏం పని ఉందని ఆయన ప్రశ్నించారు. మనకు మనదైన సినీ ప్రపంచం, సంస్కృతి ఉన్నాయని, మళ్లీ వచ్చి మాపై రుద్దడమేమిటని మండిపడ్డారు. తెలంగాణ సమాజం చైతన్యవంతమైనదని, ఇక్కడి వనరులపై, సంప్రదాయాలపై ఇతరుల ఆధిపత్యాన్ని సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉండి కుట్రలను తిప్పికొట్టాలని కోరారు. ఉమ్మడి రాజధాని ఇంకేం దాచారు..మీ బతుకు మీరు బతకండి..మా బతుకులు మేము బతుకుతాం...మీ కవులు కళాకారులు మీకున్నారు...మా కవులు కళాకారులు మాకున్నారు.

**––తెలంగాణ వనరుల దోపిడీపై అప్రమత్తం**

మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, తెలంగాణ స్వభావాన్ని కోల్పోతే మన ఉనికికే ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో పార్టీలన్నీ విడిపోయి ఉన్నా, తెలంగాణ కోసం అందరినీ ఏకం చేసిన ఘనత మన ఉద్యమానికి ఉందని గుర్తు చేశారు ."తెలంగాణ వనరులను దోచుకున్న వారిని హీరోలుగా పొగడడం, ఎన్టీఆర్ వంటి వారిని ఇక్కడ కీర్తించడం భవిష్యత్తులో పెద్ద ప్రమాదానికి దారితీస్తుంది. దీనిని అడ్డుకోవడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలి." చంటి క్రాంతి కిరణ్ అన్నారు. తెలంగాణ చైతన్యాన్ని రగిలించేలా, మన కలలను, సంప్రదాయాలను కాపాడుకోవడానికి ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్, టెంజు రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమణకుమార్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్, యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివాజీ, ఐజేయు కమిటీ సభ్యులురంగు వెంకటేష్ గౌడ్, మేడ్చల్ ఇన్చార్జి బొమ్మ అమరేందర్, జిల్లా అధ్యక్షులు కోలా వెంకట్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలెపాక వెంకట్, కుత్బుల్లాపూర్ మాజీ అధ్యక్షులు సుధీర్ మాంకాల, సీనియర్ జర్నలిస్టులు ముక్కెర్ల లాలయ్య, లింగస్వామి, రామకృష్ణారెడ్డి, సురేందర్, కుత్బుల్లాపూర్ గౌరవ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, అధ్యక్షులు సుగ్రీవుడు, ప్రధానకార్యదర్శిగా మాధవరెడ్డి, కోశాధికారి ఎర్రోళ్ల బాబు, కళ్యాణ్, శోభన్, టెంజు కన్వీనర్ ఎర్రోళ్ల కృష్ణ, కో కన్వీనర్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ హైదరాబాద్ లో పౌర సదుపాయాల అభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టి



మొదటి పేజీ తరువాయి

**జనగామ, జనవరి 23 (సిటీటైమ్స్):**

జనగామ జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పర్యటన సందర్భంగా రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల నడుమ జరిగిన విగ్రహావిష్కరణ కార్యక్రమం కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య ఘర్షణకు వేదికగా మారింది. పెంబర్తి క్రాస్ వద్ద చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, సర్వాయి పాపన్న విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఇరు పార్టీల శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సజావుగా సాగుతుండగానే రాజకీయ వివాదం మొదలైంది. విగ్రహావిష్కరణ అనంతరం కొబ్బరికాయ కొట్టేందుకు బీఆర్ఎస్ నేతలను ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి ఆహ్వానించడంతో కాంగ్రెస్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమం కాదని, ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహిస్తున్న వేడుకలో రాజకీయ ప్రదర్శన తగదని వారు వాదించారు. ఈ అంశంపై మాటామాటా పెరిగి, ఒక్కసారిగా తోపులాటకు దారి తీసింది. ఈ క్రమంలో కాంగ్రెస్ శ్రేణులు 'పల్లా గో బ్యాక్' అంటూ నినాదాలు చేయగా, బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా ప్రతినినాదాలతో ఎదురుదాడికి దిగారు. పరిస్థితి అదుపు తప్పుతుండటంతో పోలీసులు రంగంలోకి దిగి ఇరు పార్టీల కార్యకర్తలను చెదరగొట్టారు. కొంతసేపు జనగామ ప్రాంతం ఉద్రిక్త వాతావరణాన్ని తలపించింది. మంత్రి సీతక్క పర్యటన సందర్భంగా చోటుచేసుకున్న ఈ సంఘటన జిల్లాలో రాజకీయ వేడిని మరింత పెంచింది. అభివృద్ధి కార్యక్రమాలకే పరిమితంగా ఉండాల్సిన వేడుక రాజకీయ ఘర్షణగా మారడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శాంతిభద్రతలకు భంగం కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు

మొదటి పేజీ తరువాయి

## సిట్ విచారణలో నేనే 'రావు' మిగతా రావులెక్కడ?



*** ఇవాళ కలిపి విచారించలేదే**

ఈ రోజు తనను ఎవరితోనూ కలిపి విచారించలేదని, అయినా కలిపి విచారించినట్లు లీకులు ఇచ్చారని కేటీఆర్ మండిపడ్డారు. "మరోసారి విచారణకు పిలిస్తే వస్తానని చెప్పాను. మాకు కూడా కుటుంబాలు ఉన్నాయి. వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం మానేయాలి" అని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ కంటే రాజకీయ లాభనష్టాల లెక్కలే ఎక్కువగా కనిపిస్తున్నాయని కేటీఆర్ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చకు దారి తీస్తున్నాయి. లీకుల రాజకీయాలపై ఆయన చేసిన వ్యాఖ్యలు, సిట్ విచారణ పారదర్శకతపై కొత్త ప్రశ్నలను ముందుకు తెచ్చాయి.

## WHO నుంచి వైదొలిగిన అమెరికా

మొదటి పేజీ తరువాయి

కొవిడ్ మహమ్మారిని అదుపు చేయడంలో, సంస్కరణలను అమలుచేయడంలో డబ్ల్యూహెచ్‌వో విఫలమైందని అమెరికా ఆరోగ్య, మానవ సేవల విభాగం (HHS) తెలిపింది. ఇకపై డబ్ల్యూహెచ్‌వోకు అమెరికా నుంచి వచ్చే అన్నిరకాల నిధులు నిలిపివేస్తున్నామని.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దాని అన్ని కార్యాలయాల నుంచి యూఎస్ సిబ్బందిని వెనక్కి పిలిపించినట్లు వెల్లడించింది. ఈ సంస్థకు సంబంధించిన సాంకేతిక కమిటీలు, వర్కింగ్ గ్రూపుల నుంచి కూడా వైదొలుగుతున్నట్లు తెలిపింది. ఇకనుంచి పరిమిత పరిధి మేరకు డబ్ల్యూహెచ్‌వోతో కలిసి పనిచేయనున్నట్లు యూఎస్ ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. రెండోసారి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలు సందర్భాల్లో ఆ సంస్థ నుంచి వైదొలుగుతామని హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా అగ్రరాజ్యం తన నిర్ణయాన్ని ప్రకటించడం గమనార్హం. అయితే డబ్ల్యూహెచ్‌వో నుంచి అగ్రరాజ్యం వైదొలిగే సమయానికి అమెరికా దానికి 260 మిలియన్ డాలర్ల (రూ.2,382 కోట్లు) బకాయిలను చెల్లించాల్సి ఉందని బ్లూమ్‌బెర్గ్ నివేదిక వెల్లడించింది. ఈ విషయంపై డబ్ల్యూహెచ్‌వో (WHO) అధికారులు మాట్లాడుతూ.. సంస్థ నుంచి వైదొలుగుతున్నట్లు అమెరికా వెల్లడించగానే సరిపోదని.. సంస్థకు బకాయిపడిన 260 మిలియన్ డాలర్లను చెల్లించేవరకు డబ్ల్యూహెచ్‌వో నుంచి యూఎస్ ఉపసంహరణ పూర్తి కాదన్నారు. అయితే ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెల్లించాల్సిన బకాయిలపై అమెరికా అధికారిక వర్గాలు స్పందిస్తూ.. సంస్థ నుంచి వైదొలగడానికి ముందు బకాయిలను పూర్తిగా చెల్లించాలనే చట్టబద్ధమైన నియమమేమీ లేదన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం

మొదటి పేజీ తరువాయి

. తాను వ్యక్తిగతంగా నిర్వహించిన సర్వేలో పటాన్ చెరులో కాంగ్రెస్ కే అనుకూలంగా ఉందన్నారు. గెలుపు గుర్రాలకు టిక్కెట్లు ఇచ్చి అందరూ సమిష్టిగా కష్టపడి పనిచేస్తే ఐదు మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురవేయవచ్చని ధీమా వ్యక్తం చేశారు. ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణలో సాగుతున్న ప్రజాపాలనను ప్రజలు స్వాగతిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కేటీఆర్ నాయకత్వంలో వరుస ఓటములు ఎదురవుతున్న సోషల్ మీడియా ద్వారా అవాస్తవలు ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. ఆ పార్టీ సోషల్ మీడియాను ఎదుర్కోవడానికి కాంగ్రెస్ సోషల్ మీడియాను బలోపేతం చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల ద్వారా ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమం తో లబ్ది చేకూరుతుందని ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లి పార్టీ గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ల విషయంలో తీవ్ర పోటీ నెలకొందని, క్షేత్ర స్థాయిలో ప్రజలు, కార్యకర్తల అభిప్రాయం మేరకు సమిష్టి నిర్ణయంతో గెలుపు గుర్రాలకు టిక్కెట్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. టిక్కెట్లు దక్కని నేతలు అసంతృప్తికి గురికాకుండా పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఆ నాయకులకు అభివృద్ధి పనులలో భాగస్వామ్యం చేయడంతో పాటు పార్టీ పదవులలో పెద్దపీట వేసి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. మెదక్ పార్లమెంటు ఇంచార్జి నీలం మధు మాట్లాడుతూ.. కొందరు నాయకులు పనిగట్టుకుని కాంగ్రెస్ లో వర్గాలు ఉన్నాయని కార్యకర్తలను అయోమయానికి గురిచేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కానీ కాంగ్రెస్ లో వర్గాలు లేవని ఉన్నది ఒక్కటి కాంగ్రెస్ పార్టీ వర్గమేనని స్పష్టం చేశారు. అందరి ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఖరారు చేసి ఐదు మున్సిపాలిటీల పై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. కష్టపడ్డ కార్యకర్తలకు మంచి రోజులు రాబోతున్నాయని పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్న ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు ఎక్కడ టిక్కెట్ల కేటాయింపు జరగలేదని అందరి అభిప్రాయాలను తీసుకుని గెలిచే నాయకులకు టిక్కెట్లు కేటాయిస్తామన్నారు. టిక్కెట్ దక్కని నాయకులు నిరుత్సాహపడకుండా పార్టీ అధిష్టాన నిర్ణయాన్ని గౌరవించి వారి గెలుపు కోసం పని



చేయాలని కోరారు. టిక్కెట్లు రాని నాయకులకు పార్టీ పదవులలో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అందరూ కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ గెలుపుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్, జనరల్ సెక్రటరీలు శశికళ యాదవ రెడ్డి, చిన్న ముదిరాజ్, కార్పొరేటర్ పుష్ప నగేష్, పటాన్ చెరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ గడ్డం శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మాటల్లో మార్పు...చేతల్లో మానవత్వం: కేరళలో మోదీ పిలుపు

మొదటి పేజీ తరువాయి

**ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌ల అజెండా ఒక్కటే... అవినీతి, బాధ్యతలేమి అంటూ విమర్శ**

*** శబరిమల బంగారు చోరీపై విచారణ మోదీ గ్యారెంటీ**

*** సభలో చిన్నారి చిత్రపటంపై స్పందన... మానవీయతకు నిలువెత్తు నిదర్శనం**



తిరువనంతపురం, జనవరి 23 (సిటీటైమ్స్): కేరళ రాజకీయాల్లో మార్పు అనివార్యమని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. తిరువనంతపురంలో నిర్వహించిన భారీ ర్యాలీలో ప్రసంగించిన ఆయన... ఇప్పటివరకు రాష్ట్రాన్ని పాలించిన ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ కూటములు ప్రజల ఆకాంక్షలను విస్మరించాయని, అవినీతి–బాధ్యతలేమి తప్ప ఇంకేమీ ఇవ్వలేదని విమర్శించారు. గుజరాత్‌లో భాజపా విజయం ఒక నగరం నుంచే మొదలైందని గుర్తు చేసిన మోదీ... అదే తరహా మార్పు కేరళలోనూ మొదలైందన్నారు. ఇటీవల కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా సాధించిన విజయం ఇందుకు నిదర్శనమని చెప్పారు. ఇప్పటివరకు ప్రజలు రెండు వైపులనే చూశారని, ఇప్పుడు మూడో దారి ఉందని, అది అభివృద్ధి, సుపరిపాలన అందించే భాజపానేనని మోదీ పిలుపునిచ్చారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు కేరళ భవిష్యత్తును మార్చేస్తాయని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు. ''ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌లకు జెండాలు వేరు కావచ్చు... కానీ అజెండా మాత్రం ఒక్కటే. అవినీతి, జవాబుదారీతనం లేకపోవడమే వారి పాలన లక్షణం. ప్రజలకు ఇప్పుడు నిజమైన అభివృద్ధి కావాలి. ఆ బాధ్యత భాజపానే తీసుకుంటుంది'' అని మోదీ అన్నారు. కేరళ ప్రజలు భాజపాపై విశ్వాసం ఉంచి తమతో చేతులు కలపాలని కోరారు. శబరిమల ఆలయంలో జరిగిన బంగారు చోరీ అంశాన్ని కూడా ప్రధాని ప్రస్తావించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిగేలా చూస్తామని, ఇది మోదీ గ్యారెంటీ అని స్పష్టం చేశారు. ఆలయ పవిత్రతను దెబ్బతీసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ఈ రాజకీయ ప్రసంగం మధ్యలో చోటుచేసుకున్న ఒక మానవీయ దృశ్యం సభను ఆకట్టుకుంది. సభలో తన చిత్రపటాన్ని పట్టుకొని చాలాసేపు నిల్చున్న చిన్నారిని గమనించిన మోదీ... అతడిని ఉద్దేశించి స్పందించారు. ''ఇంతసేపు నిల్చుంటే అలసిపోతావు. ఆ చిత్రపటంపై నీ చిరునామా రాసి నాకు ఇవ్వు. నేను నీకు లేఖ రాస్తాను'' అని చెప్పారు. ఆ చిత్రపటాన్ని జాగ్రత్తగా తీసుకురావాలని భద్రతా సిబ్బందికి సూచించారు. బాలుడి ప్రేమకు అది నిదర్శనమని వ్యాఖ్యానించారు. మోదీ మాటలకు సభలో హర్షధ్వానాలు వెల్లువెత్తాయి. రాజకీయంగా మార్పు పిలుపుతో పాటు, మానవీయ స్పర్శను చూపిన ఈ సంఘటన కేరళ పర్యటనకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మాటల్లో మార్పు...చేతల్లో మానవత్వం అనే సందేశంతో మోదీ కేరళ ప్రజలను ప్రభావితం చేసే ప్రయత్నం చేశారని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

# సెలబ్రిటీలకైతే వేరే న్యాయమా? – కోర్టు సూటి ప్రశ్న



గతంలో పలు మార్లు నోటీసులు జారీ అయినా వ్యక్తిగతంగా హాజరు కాకపోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ, "సెలబ్రిటీలకైతే ఒక న్యాయం, సామాన్యులకు ఒక న్యాయమా?" అని కోర్టు సూటిగా ప్రశ్నించినట్టు న్యాయవర్గాలు వెల్లడించాయి. కోర్టు ఆదేశాలను ధిక్కరించే ధోరణి కొనసాగితే తదుపరి చర్యలుగా నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీ చేసే అవకాశం ఉందని స్పష్టం చేసింది.

డెక్కన్ కిచెన్ హోటల్‌ను 2022 నవంబర్‌లో అక్రమంగా కూల్చివేసి, అక్కడి సామగ్రిని దోచుకున్నారన్న ఆరోపణలతో హోటల్ యజమాని నందకుమార్ నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు, సంబంధిత అంశాల్లో కేసులు నమోదు చేయాలని ఆదేశించగా, తదనంతరం ఫిల్మ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నం.25/2025 నమోదైంది. అయితే దాదాపు పది నెలల పాటు విచారణలో పురోగతి లేకపోవడంపై కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు సమాచారం. గతంలో లాయర్ల ద్వారా వ్యక్తిగత బాండ్లు సమర్పించేందుకు చేసిన ప్రయత్నాలను కోర్టు తిరస్కరించి, నిందితులు స్వయంగా హాజరై బాండ్లు సమర్పించాల్సిందేనని స్పష్టం చేసింది.

కోర్టు ముందు సమర్పించిన వాదనల ప్రకారం, 2024 మార్చిలోనూ హోటల్ భవనాన్ని మళ్లీ నేలమట్టం చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై మరోసారి ఫిర్యాదు చేసినా, పోలీసులు స్పందించలేదని పిటిషనర్ వాదించారు. ఈ నేపథ్యంలో కోర్టు జోక్యంతోనే కేసు నమోదైందని, అయినా విచారణలో జాప్యం కొనసాగుతోందని పేర్కొన్నారు. న్యాయస్థానం ఈ ఆలస్యంపై ప్రశ్నలు సంధిస్తూ, చట్టం ముందు అందరూ సమానులేనని స్పష్టం చేసినట్టు న్యాయవర్గాలు తెలిపాయి. ఈ వ్యవహారంలో పోలీసులు క్లోజింగ్ రిపోర్టు సమర్పణ, దానిపై సమాచార లీకేజీ వంటి అంశాలపై కూడా పిటిషనర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశాలన్నీ కోర్టు పరిశీలనలో ఉన్నాయని, పూర్తి విచారణ అనంతరమే తుది నిర్ణయం వస్తుందని కోర్టు పేర్కొంది. తదుపరి విచారణకు 05 ఫిబ్రవరి 2026న నిందితులు వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశిస్తూ, ఆ తేదీలోపు ఆదేశాలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. సెలబ్రిటీ హోదా న్యాయస్థానాన్ని దాటలేదన్న స్పష్టమైన సంకేతంతో ఈ కేసు రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీస్తోంది.

గతంలో పలు మార్లు నోటీసులు జారీ అయినా వ్యక్తిగతంగా హాజరు కాకపోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ, "సెలబ్రిటీలకైతే ఒక న్యాయం, సామాన్యులకు ఒక న్యాయమా?" అని కోర్టు సూటిగా ప్రశ్నించినట్టు న్యాయవర్గాలు వెల్లడించాయి. కోర్టు ఆదేశాలను ధిక్కరించే ధోరణి కొనసాగితే తదుపరి చర్యలుగా నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీ చేసే అవకాశం ఉందని స్పష్టం చేసింది.

డెక్కన్ కిచెన్ హోటల్‌ను 2022 నవంబర్‌లో అక్రమంగా కూల్చివేసి, అక్కడి సామగ్రిని దోచుకున్నారన్న ఆరోపణలతో హోటల్ యజమాని నందకుమార్ నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు, సంబంధిత అంశాల్లో కేసులు నమోదు చేయాలని ఆదేశించగా, తదనంతరం ఫిల్మ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నం.25/2025 నమోదైంది. అయితే దాదాపు పది నెలల పాటు విచారణలో పురోగతి లేకపోవడంపై కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు సమాచారం. గతంలో లాయర్ల ద్వారా వ్యక్తిగత బాండ్లు సమర్పించేందుకు చేసిన ప్రయత్నాలను కోర్టు తిరస్కరించి, నిందితులు స్వయంగా హాజరై బాండ్లు సమర్పించాల్సిందేనని స్పష్టం చేసింది.

కోర్టు ముందు సమర్పించిన వాదనల ప్రకారం, 2024 మార్చిలోనూ హోటల్ భవనాన్ని మళ్లీ నేలమట్టం చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై మరోసారి ఫిర్యాదు చేసినా, పోలీసులు స్పందించలేదని పిటిషనర్ వాదించారు. ఈ నేపథ్యంలో కోర్టు జోక్యంతోనే కేసు నమోదైందని, అయినా విచారణలో జాప్యం కొనసాగుతోందని పేర్కొన్నారు. న్యాయస్థానం ఈ ఆలస్యంపై ప్రశ్నలు సంధిస్తూ, చట్టం ముందు అందరూ సమానులేనని స్పష్టం చేసినట్టు న్యాయవర్గాలు తెలిపాయి. ఈ వ్యవహారంలో పోలీసులు క్లోజింగ్ రిపోర్టు సమర్పణ, దానిపై సమాచార లీకేజీ వంటి అంశాలపై కూడా పిటిషనర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశాలన్నీ కోర్టు పరిశీలనలో ఉన్నాయని, పూర్తి విచారణ అనంతరమే తుది నిర్ణయం వస్తుందని కోర్టు పేర్కొంది. తదుపరి విచారణకు 05 ఫిబ్రవరి 2026న నిందితులు వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశిస్తూ, ఆ తేదీలోపు ఆదేశాలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. సెలబ్రిటీ హోదా న్యాయస్థానాన్ని దాటలేదన్న స్పష్టమైన సంకేతంతో ఈ కేసు రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీస్తోంది.

# అంతర్జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటర్ ప్రతిజ్ఞ

**మియాపూర్ సర్కిల్ కార్యాలయంలో ఉప కమిషనర్ డి. శశి రేఖ ఆధ్వర్యంలో కార్యక్రమం**



**శేరిలింగంపల్లి, జనవరి 23 (సిటీటైమ్స్):**

అంతర్జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం మియాపూర్ సర్కిల్ కార్యాలయంలో ఓటర్ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం కావాలంటే ప్రతి ఓటరు బాధ్యతాయుతంగా తన ఓటు హక్కును వినియోగించాల్సిన అవసరం ఉందన్న సందేశంతో ఈ కార్యక్రమం సాగింది. ఉప కమిషనర్ డి. శశి రేఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రతిజ్ఞ కార్యక్రమంలో బూత్ స్థాయి పర్యవేక్షకులు, బూత్ స్థాయి అధికారులు, మియాపూర్ సర్కిల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటు హక్కు విలువ, ప్రజాస్వామ్యంలో ఓటు పాత్ర, స్వేచ్ఛాయుతంగా-భయరహితంగా ఓటు వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి పౌరుడు తన ఓటు హక్కును లంచాలు, ప్రలోభాలకు లోనుకాకుండా వినియోగించడమే నిజమైన ప్రజాస్వామ్యానికి పునాదని పేర్కొంటూ అందరూ ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ప్రజాస్వామ్యాన్ని బలపరిచే దిశగా ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

# కొండాపూర్‌లో మెరిసిన వజ్రాల లోకం... జోయాలుక్కాస్ ప్రత్యేక ప్రదర్శన



**శేరిలింగంపల్లి, జనవరి 23 (సిటీటైమ్స్):**

వజ్రాల సౌందర్యం, నైపుణ్యం, సంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన జోయాలుక్కాస్ నగల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'బ్రిల్లియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' కొండాపూర్‌లో ప్రారంభమైంది. జనవరి 23 నుంచి ఫిబ్రవరి 8 వరకు ఫార్చ్యూన్ సైబర్ భవనం, మియాపూర్ రోడ్డులోని జోయాలుక్కాస్ షోరూమ్‌లో ఈ ప్రత్యేక ప్రదర్శనను నగల ప్రేమికులకు అందుబాటులో ఉంచారు. పెళ్లి అవసరాల నుంచి రోజువారీ వినియోగానికి సరిపోయే డిజైన్ల వరకు, ఆధునికతకు సంప్రదాయానికి మధ్య సమతౌల్యాన్ని చూపించే విస్తృత శ్రేణి వజ్రాభరణాలు ఈ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ప్రతి ఆభరణం ఒక ప్రత్యేక కళాఖండంలా రూపొందించబడిందని, ఈ డిజైన్లు ఈ ప్రదర్శన కాలంలో మాత్రమే లభిస్తాయని జోయాలుక్కాస్ వర్గాలు తెలిపాయి. వజ్రాల కట్టింగ్, మెరుపు, డిజైన్‌లో నాణ్యతే ప్రధానంగా రూపొందించిన ఈ శ్రేణి వినియోగదారులను ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జోయ్ అలుక్కాస్ మాట్లాడుతూ, వజ్రాల శాశ్వత ఆకర్షణకు, నగల రూపకల్పనలో తమ నిబద్ధతకు ఈ ప్రదర్శన నిదర్శనమని తెలిపారు. తెలంగాణలో ముఖ్యంగా కొండాపూర్ ప్రాంతం తమకు ప్రత్యేకమని, పండుగ వాతావరణంలో వినియోగదారులు తమ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే డిజైన్లను ఎంచుకునే అవకాశం ఈ ప్రదర్శన కల్పిస్తుందన్నారు. ప్రదర్శన సందర్భంగా లక్ష రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ విలువైన వజ్రాభరణాల కొనుగోలుపై ఉచిత బంగారు నాణేన్ని అందిస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. ఇది వినియోగదారుల షాపింగ్ అనుభవాన్ని మరింత ప్రత్యేకంగా మార్చుతుందని పేర్కొన్నారు. లగ్జరీ, శ్రద్ధగా రూపొందించిన డిజైన్‌లు, నమ్మకమైన నాణ్యతతో కూడిన ఈ 'బ్రిల్లియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' వజ్రాల అభిమానులకు అరుదైన అవకాశంగా నిలుస్తోంది. ఫిబ్రవరి 8 వరకు కొనసాగనున్న ఈ ప్రదర్శనలో వజ్రాల ప్రపంచాన్ని దగ్గరగా అనుభవించవచ్చని జోయాలుక్కాస్ ప్రతినిధులు తెలిపారు.

# బొగ్గు స్కామ్ పై సమాధానలేమితోనే అక్రమ నోటీసులు

**బొగ్గు స్కామ్ పై సమాధానలేమితోనే అక్రమ నోటీసులు**
**అనవసర విచారణలో మొన్న హరీశ్ రావు నేడు కేటీఆర్**
**కాంగ్రెస్ పార్టీ పాలనా వైఫల్యానికి నిదర్శనమే సెట్ విచారణ**
**నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి (బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ కౌన్సిలర్)**



**కుత్బుల్లాపూర్, సిటీటైమ్స్:**

కాంగ్రెస్ పార్టీ పాలనా వైఫల్యం, వరుస స్కామ్ ల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే సిట్ నోటీసులు అంటూ , అనవసర విచారణలు చేస్తుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. సింగరేణిలో జరిగిన బొగ్గు స్కామ్ గురించి దేశమంతా చర్చనీయం కావడంతో నిజాలు బయటకు వస్తాయేమో అని భయపడి సిట్ విచారణ అంటూ కాలక్షేపం చేస్తుంది. ఇది రాజకీయంగా ఎదుర్కోలేక కేవలం కక్ష సాధింపు చర్య మాత్రమే అన్నారు. ఇది డైవర్షన్ పాలిటిక్స్ విచారణ మాత్రమే కానీ కేసులో ఎం పస లేదని ఎద్దేవా చేశారు. మీరు ఎన్ని నోటీసులు ఇచ్చినా, ఎన్ని విచారణలు చేసిన మా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటారు. వారికి మా కార్యకర్తలం ఎల్లప్పుడూ అండగా ఉంటామని నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత విలువైనది ఓటు హక్కు

**ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత విలువైనది ఓటు హక్కు**
**ప్రతి పౌరుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలిబ**
**డిప్యూటీ కమిషనర్ సాబీర్ అలీ,తహశీల్దార్ వాణి రెడ్డి**
**నిజాంపేట్ లో ఘనంగా 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం**

**నిజాంపేట్, సిటీటైమ్స్:**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన ఓటు హక్కును కలిగి ఉండి, దాన్ని బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సాబీర్ అలీ, బాచుపల్లి తహశీల్దార్ వాణి రెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజాంపేట్ సర్కిల్-58 పరిధిలోని బివిఆర్ఐటీ కాలేజీలో డిప్యూటీ కమిషనర్ యండి సాబెర్ అలీ, బాచుపల్లి తహసీల్దార్ శ్రీమతి వాణి రెడ్డిల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యువత ఓటింగ్ పట్ల సరైన అవగాహనను కలిగి ఉండాలని, స్వచ్ఛమైన, నిష్పక్షపాత మరియు స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్, తహసీల్దార్, మున్సిపల్ సిబ్బంది విద్యార్థులు కలిసి ఓటరు ప్రతిజ్ఞను నిర్వహించారు. అనంతరం జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.




# జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది; కొలన్ హన్మంత్ రెడ్డి

***కుత్బుల్లాపూర్ టీయుడబ్లుజే నూతన కమిటీ ప్రమాణ స్వీకారం**



**కుత్బుల్లాపూర్, సిటీటైమ్స్:**

జర్నలిస్టులు సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం టియుడబ్లుజే హెచ్ 143 నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా, నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకరణ మహోత్సవ కార్యక్రమం సూరారం లోని తులిప్స్ హోటల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతనంగా ఎన్నికైన సింగిరెడ్డి కృష్ణారెడ్డి (గౌరవాధ్యక్షులు), ఎమ్ సుగ్రీవుడు (అధ్యక్షులు), మాధవరెడ్డి (ప్రధాన కార్యదర్శి), ఎర్రోళ్ల బాబు (కోశాధికారి) కమిటీ సభ్యులను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, అలాగే యూనియన్ భవిష్యత్ కార్యాచరణ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, జర్నలిస్టులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా టెంజు కుత్బుల్లాపూర్ నూతన కమిటీ ఎన్నిక






**కుత్బుల్లాపూర్, సిటీటైమ్స్:**

తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ యూనియన్ (టెంజు) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నూతన కమిటీ కన్వీనర్ గా ఎర్రోళ్ల కృష్ణ, కో కన్వీనర్ గా ఉదయ్ కుమార్ లను ఏకగ్రీవంగా నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ, టియుడబ్లుజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కోలా వెంకట్ , మరియు ప్రధాన కార్యదర్శి కొలెపాక వెంకట్ ఆధ్వర్యంలో ఈ కమిటీని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం మరియు సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీ శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# విశాఖలో నకిలీ కరెన్సీ నోట్ల పట్టివేత



సిటీటైమ్స్, నెట్ వర్క్ : విశాఖ రైల్వేస్టేషన్‌లో నకిలీ కరెన్సీ నోట్లను పోలీసులు పట్టుకున్నారు. విశాఖ జీఆర్‌పీ ఇన్‌స్పెక్టర్ ధనంజయనాయుడు ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్‌లో గురువారం సాధారణ తనిఖీలు చేపట్టగా.. ఇద్దరు యువకుల వద్ద నకిలీ నోట్లు గుర్తించారు. కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన సునీల్, ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన నితీశ్ కుమార్ వద్ద రూ.200 నకిలీ నోట్లను గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. నకిలీ నోట్ల విలువ రూ.3,32,200 అని పోలీసులు తెలిపారు.

# ఓటు హక్కే ప్రజాస్వామ్యానికి పునాది

**శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే ఆధ్వర్యంలో ఓటర్ల ప్రతిజ్ఞ**




**శేరిలింగంపల్లి, జనవరి 23 (సిటీటైమ్స్):**

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే (ఐఏఎస్) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జోన్ పరిధిలోని అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యతను గుర్తు చేసుకుంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రతి పౌరుడు ఈ హక్కును బాధ్యతగా వినియోగించుకున్నప్పుడే ప్రజాపాలన వ్యవస్థ బలపడుతుందని పేర్కొన్నారు. ఎలాంటి భయం, ప్రలోభాలు, ఒత్తిడులకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కు వినియోగించడమే నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తి అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, రాజ్యాంగ విలువలకు కట్టుబడి, కులం, మతం, వర్గం, భాష, ప్రాంతాలకతీతంగా ప్రజాహితాన్ని దృష్టిలో పెట్టుకుని ఓటు హక్కును వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రతి ఓటు విలువైనదేనని, ఓటు హక్కుపై నిర్లక్ష్యం ప్రజాస్వామ్యానికి నష్టమని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. ఓటర్లలో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ ప్రతిజ్ఞ కార్యక్రమం శేరిలింగంపల్లి జోన్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని అర్థవంతంగా నిలిపిందని అధికారులు తెలిపారు.

# గౌలిదొడ్డిలో 'సాయి కలర్ ల్యాబ్' ప్రారంభం





**ఫోటోగ్రఫీ మనసులోని భావాలకు భాష్యం: బండారు దత్తాత్రేయ**

**శేరిలింగంపల్లి, జనవరి 23 (సిటీటైమ్స్):**

మనలోని భావాలకు భాష్యం చూపే కళ ఫోటోగ్రఫీ అని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి గ్రామంలో రాజు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'సాయి కలర్ ల్యాబ్ అండ్ ఫోటో స్టూడియో'ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ, ప్రతి క్షణాన్ని అందమైన స్మృతులుగా నిలిపే ఫోటోగ్రఫీ సమాజానికి ఎంతో అవసరమైన కళ అని పేర్కొన్నారు. కాలంతో పాటు సాంకేతికత మారుతున్నప్పటికీ, భావోద్వేగాలను నిలుపుకునే శక్తి ఫోటోగ్రఫీకే ఉందని చెప్పారు. యువత సృజనాత్మక ఆలోచనలతో ఈ రంగంలో ముందుకు రావడం అభినందనీయమని, రాజు ఆధ్వర్యంలో ప్రారంభమైన సాయి కలర్ ల్యాబ్ ఫోటో స్టూడియో భవిష్యత్తులో మరిన్ని విభాగాలకు విస్తరించి, ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ రంగంలో ప్రత్యేక గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు. కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ, యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడం సమాజానికి సానుకూల పరిణామమని అన్నారు. సృజనాత్మకతతో కూడిన స్టార్టప్‌లు స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంచుతాయని, ఇలాంటి ప్రయత్నాలకు ప్రజాప్రతినిధులుగా ఎల్లప్పుడూ సహకారం ఉంటుందని స్పష్టం చేశారు.ఈ ప్రారంభ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, డివిజన్ నాయకులు, స్థానిక నేతలు, కార్యకర్తలు, అభిమానులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాణాల రక్షణే లక్ష్యం... కీసర పోలీసుల ముందడుగు

* ప్రాణాల రక్షణే లక్ష్యం,ప్రజల భద్రతకు ముందుండే తెలంగాణ పోలీసులు
* ప్రమాదాలకు చెక్,రోడ్డు భద్రతను సామాజిక బాధ్యతగా మార్చిన కీసర పోలీసులు
* అవగాహనే ఆయుధం,ప్రాణ రక్షణలో మార్గదర్శకులైన పోలీస్ అధికారులు




**కీసర జనవరి 23 ,(సిటీ టైమ్స్):**

రోడ్డు ప్రమాదాల నిర్మూలనే లక్ష్యంగా ప్రజల ప్రాణ భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రతిష్ఠాత్మక సంకల్పానికి అనుగుణంగా, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, మార్గదర్శకత్వంలో తెలంగాణ పోలీస్ వ్యవస్థ ప్రజల రక్షణలో అంకితభావంతో ముందుకు సాగుతోంది..చట్టం అమలే కాకుండా ప్రజల ప్రాణాలను కాపాడటమే పరమావధిగా భావిస్తూ, రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ తెలంగాణ పోలీస్ శాఖ ప్రజల నమ్మకాన్ని మరింత బలపరుస్తోంది..ఈ క్రమంలో ప్రజల ప్రాణ రక్షణే లక్ష్యంగా చేపట్టిన రోడ్డు భద్రత అవగాహన ఉద్యమంలో భాగంగా, కీసర పోలీస్ శాఖ శుక్రవారం చీర్యాల ప్రాంతంలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది..కీసర పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు ఆధ్వర్యంలో, ఎస్సైలు బి. నాగరాజు, కే. శ్రీనివాస్ లు ఈ కార్యక్రమాన్ని క్రమబద్ధంగా, బాధ్యతాయుతంగా నిర్వహించారు..ఈ సందర్భంగా పరిశ్రమలకు సంబంధించిన భారీవాహనాలు, ద్రవ ఇంధన వాహనాలు, ఉద్యోగుల రవాణా బస్సులు, సరుకు సరఫరా వాహనాల వల్ల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు..అధిక వేగం, అలసటతో వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, తలరక్షణ టోపీ, సీట్ బెల్ట్ వినియోగం లేకపోవడం వంటి అంశాలు ఎలా అమూల్యమైన ప్రాణాలను హరించేస్తున్నాయో ప్రజలకు స్పష్టంగా వివరించారు.. పరిశ్రమల యాజమాన్యాలు, రవాణా కాంట్రాక్టర్లు, వాహన చోదకులు, ఉద్యోగులు, రహదారి భద్రతకు సంబంధించిన పోలీస్ అధికారులు, వైద్య నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొని రోడ్డు భద్రతపై తమ విలువైన సూచనలు అందించారు..వాహనాల సాంకేతిక దృఢత, డ్రైవర్లకు క్రమం తప్పని ఆరోగ్య పరీక్షలు, మార్పిడి షిఫ్టుల విధానం, పరిశ్రమల పరిసరాల్లో వేగ నియంత్రణ వంటి అంశాలపై పోలీసులు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు..ప్రజల ప్రాణాలే పరమావధి అన్న నినాదాన్ని కేవలం మాటల్లో కాకుండా కార్యాచరణలో చూపిస్తూ, తెలంగాణ పోలీస్ వ్యవస్థ కేవలం చట్టం అమలు సంస్థగానే కాకుండా, ప్రజల జీవన రక్షణలో నిత్యం కాపలాదారులుగా నిలుస్తోందని ఈ కార్యక్రమం మరోసారి నిరూపించింది. ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, పరిశ్రమలు, రవాణా రంగ భాగస్వాములు తమ సామాజిక బాధ్యతను గుర్తించి పోలీస్ శాఖతో కలిసి పనిచేయాలని కీసర పోలీసులు విజ్ఞప్తి చేశారు..

# వనపర్తి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో పేరెంట్స్ మరియు టీచర్స్ మీటింగ్



**వనపర్తి టౌన్ సిటీ టైమ్స్ జనవరి 23**

ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాను ప్రకారం మేగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ను నిర్వహించిన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి. ఆనంద్. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వనపర్తి నందు మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ను నిర్వహించడం జరిగింది ఈ మీటింగ్ లో విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొని మాట్లాడుతూ ఎంతో అనుభవం ఉన్న అధ్యాపకులు ఉండడం చేత విద్యార్థినీలు క్రమంగా అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ పి. ఆనంద్ మాట్లాడుతూ మా కళాశాలలో ఉదయం మరియు సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహించి వెనకబడిన విద్యార్థినిలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని రాబోయే వార్షిక పరీక్షలలో మంచి ఫలితాలను సాధించడానికి కృషి చేస్తున్నామని దానికి మీ సహాయ సహకారాలు కూడా మాకు చాలా అవసరమని మీరు ఏ సమయంలోనైనా ఎప్పుడైనా కళాశాలకు వచ్చి నన్ను కలవచ్చు లేదా ఎప్పుడైనా ఫోన్ చేయొచ్చు అని తల్లిదండ్రులకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సువర్ణ మరియు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ చిన్నమ్మ తామస్ అధ్యాపకులు రాజి, కవిత, సరోజ, కరుణాకర్ గౌడ్, రమేష్, రాములు నాయక్, నరసింహ, రీనా, సునిత, సుగుణ, సుభాషిని, విష్ణు, చిట్టి, ప్రియాంక, పుష్పలత, మరియు బోధనేతర సిబ్బంది సయ్యద్ ఉనిస బేగం, శ్రీరాములు, బిబీ, విష్ణు, తదితరులు పాల్గొన్నారు

# టీజీవిపి విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో రక్త దానం చేసిన విద్యార్థులు



**వనపర్తి టౌన్ సిటీ టైమ్స్ జనవరి 23**

పరక్రమ దివాస్. నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జన్మదినం సందర్భంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది.రక్తదాన శిబిరాన్ని టీజీవీపీ జిల్లా అధ్యక్షులు కేదారనాథ్ ప్రారంభించి రక్తదాతలనుఅభినందించారు.రక్తదానం చేయడం వాళ్ళ ఆపదలో ఉన్న వారిప్రాణాలుకాపాడగలమని.ప్రతిఒక్కయువతీ,యువకులు రక్తదానం చేయాలనీ తెలిపారు.ఈ కార్యక్రమం లోవంశీ,విజయ్,గోపాల్,మహేష్,చరణ్,అభి, రాము, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# నమ్మకమే ఆయుధం... కోట్లే లక్ష్యం

## నకిలీ స్టాక్ ట్రేడింగ్ వలలో చిక్కిన టెక్కీ... రూ.2.14 కోట్ల సైబర్ మోసం



**శేరిలింగంపల్లి, జనవరి 23 (సిటీటైమ్స్):**

సోషల్ మీడియాలో ఏర్పడిన ఓ పరిచయం... లాభాల ఆశతో పెరిగిన నమ్మకం... చివరకు జీవితాంతం మిగిలే నష్టం. నకిలీ స్టాక్ ట్రేడింగ్ స్కీమ్‌ను నమ్మి ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రూ.2.14 కోట్లను కోల్పోయిన ఘటన సైబరాబాద్ పరిధిలో సంచలనం సృష్టించింది. మహిళా ప్రొఫైల్‌ను ఎరగా ఉపయోగించిన సైబర్ మోసగాళ్లు, వర్చువల్ లాభాల మాయతో బాధితుడిని పూర్తిగా తమ వలలోకి లాగి, దశలవారీగా భారీ మొత్తాన్ని కాజేసినట్లు సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు వెల్లడించారు.టీఎన్‌టీవో కాలనీకి చెందిన 44 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌కు గత ఏడాది డిసెంబర్‌లో సోషల్ మీడియా ద్వారా ఓ మహిళతో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం క్రమంగా చాటింగ్‌కు, ఆపై స్నేహానికి దారి తీసింది. అతని నమ్మకాన్ని సంపాదించిన ఆ మహిళ, తాను స్టాక్ ట్రేడింగ్ ద్వారా భారీ లాభాలు ఆర్జిస్తున్నానని చెప్పి, ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకుని రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని సూచించింది. ఆమె మాటలను నమ్మిన బాధితుడు ఆ యాప్‌లో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించాడు.ప్రారంభంలో పెట్టిన రూ.31.5 లక్షలకు యాప్‌లో లాభాలు కనిపించడంతో బాధితుడిలో విశ్వాసం మరింత బలపడింది. ఆ తర్వాత అధిక పెట్టుబడితో ఎక్కువ రాబడి వస్తుందన్న హామీలతో రెండో విడతలో రూ.42.27 లక్షలను బదిలీ చేశాడు. యాప్‌లో కనిపిస్తున్న లాభాలే నిజమని భావించిన బాధితుడు, మోసగాళ్లు వేసిన వలలో మరింత లోతుగా చిక్కుకున్నాడు.లాభాలను ఉపసంహరించుకోవాలని ప్రయత్నించిన సమయంలో అసలు మోసం బయటపడే దశకు చేరింది. లాభాలపై 30 శాతం యుఎఇ ప్రభుత్వానికి పన్నుగా చెల్లించాల్సి ఉంటుందని, అదనపు పెట్టుబడులు అవసరమని చెప్పి మళ్లీ డబ్బులు డిమాండ్ చేశారు. యాప్‌లో చూపిస్తున్న లాభాలను నమ్మిన బాధితుడు సహోద్యోగుల నుంచి రూ.90 లక్షలు అప్పుగా తీసుకుని, కుటుంబ పొదుపును ఉపసంహరించుకుని, కొన్ని ఆస్తులను కూడా విక్రయించాడు. ఈ క్రమంలో ఎనిమిది విడతల్లో మొత్తం రూ.2.14 కోట్లను మోసగాళ్ల ఖాతాలకు బదిలీ చేశాడు.

**డబ్బులు ఇవ్వమంటే అనుమానం... ఫోటోతో బయటపడ్డ మోసం...** నిధులు విడుదల చేయడానికి మరో రూ.68 లక్షలు చెల్లించాలని మోసగాళ్లు డిమాండ్ చేయడంతో బాధితుడికి అనుమానం మొదలైంది. ఆ మహిళ పంపిన ఫోటోను ఆన్‌లైన్‌లో పరిశీలించగా, అది ఇన్‌స్టాగ్రామ్‌లోని ఓ ఖాతా నుంచి తీసుకున్న నకిలీ ప్రొఫైల్ అని తేలింది. అప్పటికే తాను భారీ సైబర్ మోసానికి గురైనట్లు గ్రహించిన బాధితుడు సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు కేసు నమోదు చేసి నకిలీ ప్రొఫైల్, బోగస్ ట్రేడింగ్ యాప్ వెనుక ఉన్న ముఠాపై దర్యాప్తు ప్రారంభించారు.

**సైబర్ పోలీసుల హెచ్చరిక....** తెలియని వ్యక్తులు, అపరిచిత యాప్‌లు, అసాధారణంగా అధిక లాభాలు హామీ ఇచ్చే ఆన్‌లైన్ పెట్టుబడి స్కీములను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరించారు. సోషల్ మీడియా పరిచయాల ద్వారా వచ్చే పెట్టుబడి సూచనలు ఎక్కువగా మోసాలేనని, ఇలాంటి అనుమానాస్పద లావాదేవీలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# ఒక్క డ్రైవర్ జాగ్రత్త...వందల ప్రాణాలకు భద్రత

## 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భారీ వాహనాల డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన




**శేరిలింగంపల్లి, జనవరి 23 (సిటీటైమ్స్):**

రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవర్ల జాగ్రత్తే కీలకమన్న ఉద్దేశంతో జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసం-2026 సందర్భంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి పరిధిలోని ప్రధాన్ కన్వెన్షన్‌లో రోడ్డు భద్రత, ప్రజల ప్రాణాల పరిరక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రయాణికుల బస్సులు, లారీలు, డీసీఎం, టిప్పర్లు తదితర భారీ వాహనాలను నడిపే డ్రైవర్లను లక్ష్యంగా చేసుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది డ్రైవర్లు పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు.

★ **ప్రమాదాలకు కారణమయ్యేది నిర్లక్ష్యమే...** ఈ సందర్భంగా మాట్లాడిన ట్రాఫిక్ పోలీసు అధికారులు, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం నిర్లక్ష్య డ్రైవింగ్‌నేనని స్పష్టం చేశారు. వేగ నియంత్రణ పాటించకపోవడం, మద్యం మత్తులో వాహనాలు నడపడం, లైన్ క్రమశిక్షణను విస్మరించడం వల్లే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ముఖ్యంగా భారీ వాహనాల విషయంలో డ్రైవర్ చేసే చిన్న తప్పిదం కూడా అనేక ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

★ **బాధ్యతాయుత డ్రైవింగ్‌తోనే ప్రాణరక్షణ....** భారీ వాహనాలను నడిపే డ్రైవర్లు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు తెలిపారు. వాహనాల సాంకేతిక స్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించడం, బ్రేకులు, లైట్లు, టైర్లు వంటి అంశాల్లో నిర్లక్ష్యం చేయకుండా చూసుకోవడం ద్వారా ప్రమాదాల అవకాశాన్ని తగ్గించవచ్చన్నారు. ప్రజల భద్రత తమ చేతుల్లోనే ఉందన్న విషయాన్ని ప్రతి డ్రైవర్ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.

★ **పోలీసుల సూచనలు, డ్రైవర్ల ప్రతిజ్ఞ....** ఈ కార్యక్రమంలో మాదాపూర్ ట్రాఫిక్ విభాగానికి చెందిన సహాయ పోలీసు అధికారి చంద్రశేఖర్ రెడ్డి, గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సురేష్, అదనపు ఇన్‌స్పెక్టర్ లవకుమార్ రెడ్డి, ఆర్ఎస్ఐ లక్ష్మీనారాయణాచారి పాల్గొని డ్రైవర్లతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, అధిక వేగం, మద్యం సేవించి డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమం ముగింపులో డ్రైవర్లందరితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించి, 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రోజువారీ జీవితంలో అమలు చేస్తామని వారు హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ కుట్రలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ నిరసన

## సిట్ పేరుతో కేటీఆర్‌ను వేధించే ప్రయత్నమంటూ సీఎం రేవంత్‌పై చిర్రా రవీందర్ యాదవ్ ధ్వజం



**జూబ్లీహిల్స్, జనవరి 23 సిటీటైమ్స్) :**

సిట్ పేరుతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను రాజకీయంగా ఇబ్బంది పెట్టే ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డెక్కాయి. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ ముందు శేరిలింగంపల్లి యువ నాయకుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి ప్రతిపక్ష స్వరాన్ని అణిచివేయాలని చూస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున నినాదాలు చేశారు.

★ **సిట్ పేరుతో రాజకీయ వేధింపులా?....** నిరసన సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, సిట్‌ను ఆయుధంగా మార్చుకుని కేటీఆర్‌ను వేధించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని విమర్శించారు. కేటీఆర్‌ను కేసులతో ఆపలేరని, ఎంత వేధింపులు చేసినా ఆయన కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలన ప్రజల సమస్యలను గాలికి వదిలేసి, ప్రతిపక్షాలపై కక్ష సాధింపుకే పరిమితమైందని మండిపడ్డారు.

★ **రేవంత్ పాలనపై తీవ్ర విమర్శలు...** కాంగ్రెస్ ప్రభుత్వంలో వేల కోట్ల రూపాయల కుంభకోణాలు జరుగుతున్నాయని, వాటిపై సిట్ ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. సిట్‌లు కేవలం ప్రతిపక్ష నాయకులకేనా అని నిలదీశారు. ఫ్యూచర్ సిటీ పేరుతో బినామీలకు భూములు కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నాయకులను ప్రచారం చేయకుండా అడ్డుకునే రాజకీయ విషపు క్రీడను సీఎం రేవంత్ నడిపిస్తున్నారని విమర్శించారు.

★ **పోలీస్ స్టేషన్ ముందు రోడ్డెక్కిన బీఆర్ఎస్....** నిరసనలో భాగంగా చిర్రా రవీందర్ యాదవ్‌తో పాటు బీఆర్ఎస్ శ్రేణులు పోలీస్ స్టేషన్ ముందు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. సీఎం రేవంత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కాంగ్రెస్ కుట్రలకు తాము వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు. ఈ క్రమంలో పోలీసులు చిర్రా రవీందర్ యాదవ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అరెస్ట్ చేశారు.

★ **'ఇది నాయకుడికోసం కాదు... ప్రజాస్వామ్యం కోసం'....** ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, ఇది ఒక్క కేటీఆర్ కోసం చేసే పోరాటం కాదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునే పోరాటమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని కేసులు పెట్టినా బీఆర్ఎస్ వెనక్కి తగ్గదని, ప్రజల పక్షాన అలుపెరగని పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రేవంత్ డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో తగిన సమాధానం చెబుతారని వ్యాఖ్యానించారు.

# పీర్లగుట్ట అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం, అన్న ప్రాసనల కార్యక్రమాన్ని నిర్వహించిన: రామచంద్రమ్మ

**వనపర్తి టౌన్ సిటీ టైమ్స్ జనవరి 23**

వనపర్తి జిల్లా కేంద్రంలో పీర్ల గుట్ట 1 వ అంగన్వాడి కేంద్రంలో, శుక్రవారం రోజు వసంత పంచమి ( సరస్వతి మాత అమ్మవారి పుట్టిన రోజు) పురస్కరించుకుని చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్ రామచంద్రమ్మ చిన్నారులచే అక్షరభ్యాసం, అన్న ప్రాసన చేయించారు. ఆ తర్వాత సుప్రవైజర్ బాలెశ్వరి మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు ప్రభుత్వం సరఫరా చేసే బాలా మృతం, గుడ్లు పంపిణీ చేయాలని, పోషక లోపం కలిగిన చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, వారి ఎత్తు, బరువు లో మార్పు వచ్చే విధంగా కృషి చేయాలని, నెల నెల వారి ప్రగతిని పోషణ అప్ లో నమోదు చేయాలని సూచించారు. గర్భిణీ బాలింతలకు ఒక్క పూట సంపూర్ణ పౌష్టిక ఆహారాన్ని అందజేయాలని తెలిపారు. అలాగే కూరగాయల సత్యం, చిన్నారులకు పలుకలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రామచంద్రమ్మ ,సూపర్వైజర్ బాలెశ్వరి, చిన్నారుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.



# పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగాలి: ఆదిత్య రెడ్డి



**పటాన్‌చెరు, జనవరి 23 (సిటీటైమ్స్):**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో... పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఇంద్రేశం, ఇస్నాపూర్ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం పీఎస్ఆర్ గార్డెన్‌లో జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్య రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్మిక మరియు ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని, పార్టీ బలోపేతానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, పటాన్చెరు కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, నీలం మధు, పార్లమెంట్ ఇంచార్జులు, మండల, పట్టణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి






**వనపర్తి బ్యూరో సిటి టైమ్స్ జనవరి 23**

ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు ఎన్నికల్లో తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం ఉదయం ఐ. డి. ఒ సి. సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ఐ.డి. ఒ సి సిబ్బందితో ఓటరు దినోత్సవం పై ప్రతిజ్ఞ చేయించారు. భారత దేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా, ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య,మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, ఐ.డి. ఒ సి సిబ్బంది ప్రతిజ్ఞలో పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి;జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**–మధుమేహం వ్యాధిగ్రస్తులు భవిష్యత్తులో రేటినోపతి వ్యాధివల్ల దృష్టి కోల్పోయే ప్రమాదం**

**–వనపర్తి జిల్లాలోని మధుమేహం వ్యాధి గ్రస్తులకు మిషన్ మధుమేహ దృష్టి కార్యక్రమం ద్వారా ఉచితంగా కంటి వైద్య పరీక్షలు**

**వనపర్తి బ్యూరో సిటి టైమ్స్ జనవరి 23**



వనపర్తి జిల్లాలో వైద్య శాఖ ద్వారా నిర్వహిస్తున్న మిషన్ మధుమేహ దృష్టి కార్యక్రమంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని మధుమేహం వ్యాధి గ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.శుక్రవారం కొత్తకోట మున్సిపాలిటీలోని 14వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న రేటినోపతి ఉచిత వైద్య పరీక్షల కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న తీరు తెన్నులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వైద్య శాఖ ద్వారా మిషన్ మధుమేహం 100 రోజుల కార్యక్రమం ద్వారా 30 సంవత్సరాల వయస్సు పైబడిన 3 లక్షల ఆరు వేల మందికి ఉచిత మధుమేహం వైద్య పరీక్షలు నిర్వహించి 19643 మంది వనపర్తి జిల్లాలో మధుమేహం వ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. మధుమేహం వ్యాధిగ్రస్తులకు రేటినోపతి వ్యాధి సోకే ప్రమాదం ఉంటుందని, ఈ వ్యాధి దీర్ఘకాలంలో కంటి చూపు కోల్పోయే ప్రమాదం ఉంటుందన్నారు. ఈ వ్యాధిని గుర్తించాలంటే పెద్ద పెద్ద కంటి ఆసుపత్రుల్లో మాత్రమే గుర్తించేందుకు అవసరమైన మిషన్లు ఉంటాయని కానీ ఫండస్కోపి ఎ.ఐ సాంకేతికతతో కొత్తగా వచ్చిన మిషన్ ద్వారా గ్రామాల్లో సైతం రేటినోపతి వ్యాధిని గుర్తించవచ్చన్నారు. ఎంత ముందుగా వ్యాధిని గుర్తిస్తే అంత సులువుగా వ్యాధి బారినుండి బయటపడొచ్చన్నారు.అందుకే వనపర్తి జిల్లాలో ప్రత్యేక చొరవ తీసుకొని జిల్లాలోని మధుమేహం వ్యాధిగ్రస్తులకు గ్రామాలు, మున్సిపాలిటీల్లో 100 రోజుల దృష్టి కార్యక్రమం ద్వారా ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 6007 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 385 మందికి రేటినోపతి, 9 మందికి గ్లకోమా వ్యాధి లక్షణాలు ఉన్నట్లు గుర్తించడం జరిగింది. ఇందులో 341 మందికి ప్రభుత్వ ఆసుపత్రిలో ఫాలో అప్ వైద్య చికిత్సలు అందిస్తుండగా 39 మందిని పెద్ద కంటి ఆసుపత్రులకు సిఫారసు చేసి వైద్యం చేయిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వైద్య శాఖ ద్వారా మధుమేహం దృష్టి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నందుకు సిబ్బందిని అభినందించారు. జిల్లాలోని మధుమేహం వ్యాధిగ్రస్తులు దృష్టి వైద్య పరీక్షల బృందం తమ గ్రామానికి, వార్డుకు వచ్చినప్పుడు ఉచిత వైద్య పరీక్షలు చేయించుకొని మిషన్ మధుమేహం దృష్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా సూచించారు అంతకుముందు కలెక్టర్ కొత్తకోటలో కొత్తగా ప్రారంభించిన బస్తీ దవాఖానను, వికలాంగుల పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా సాయినాథ్ రెడ్డి, కొత్తకోట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామచంద్రరావు, డా. పరిమళ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం యాదృచ్ఛికం కాదు.. నేరమే

## 'అరైవ్ అలైవ్'తో సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ సంచలన హెచ్చరిక





**శేరిలింగంపల్లి, జనవరి 23 (సిటీటైమ్స్):**

రోడ్డు ప్రమాదాలను ఇప్పటికీ "అదృష్టం" లేదా "యాదృచ్ఛికం"గా భావిస్తే అది భ్రమేనని, ప్రతి ప్రమాదం వెనుక ఒక స్పష్టమైన మానవ తప్పిదం దాగి ఉందని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ ఐపీఎస్ స్పష్టం చేశారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమాల శ్రేణిలో భాగంగా రహదారి భద్రతపై నిర్వహించిన విస్తృత అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్న సీపీ, నిర్లక్ష్య డ్రైవింగ్‌ను నేరంగా పరిగణించాల్సిన అవసరం ఉందని కఠిన స్వరంతో హెచ్చరించారు. "స్టార్ట్ ఎర్లీ - గో స్లోలీ - రీచ్ సేఫ్లీ" అనే నినాదాన్ని కేవలం మాటలకే పరిమితం చేయకుండా ఆచరణలోకి తీసుకురావాల్సిన సమయం వచ్చిందన్నారు.

★ **ప్రాణమే లక్ష్యం... వేగం కాదు...** ప్రతీ వాహనదారుడు తన ప్రాణంతో పాటు తనపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల భద్రతను గుర్తు పెట్టుకొని డ్రైవింగ్ చేయాలని సీపీ సూచించారు. రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు అనేక కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని, ఈ పరిస్థితిని మార్చడమే 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వంటి కారణాలతో ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం ప్రాణరక్షణ కవచాలేనని స్పష్టం చేశారు.

★ **జనవరి 13 నుంచి 23 వరకు విస్తృత కార్యక్రమాలు...** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జనవరి 13 నుంచి 23 వరకు 'అరైవ్ అలైవ్' కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, గేటెడ్ కమ్యూనిటీలు, ట్రాఫిక్ కూడళ్లు, పోలీస్ స్టేషన్ల పరిధుల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ సాధారణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులను భాగస్వాముల్ని చేశారు. హెల్మెట్ల పంపిణీ, రహదారి భద్రత ప్రతిజ్ఞలు, బాధిత కుటుంబాల గాథల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే ప్రయత్నం చేశారు.

★ **మానవ తప్పిదాలే ప్రమాదాలకు మూలం....** కొండాపూర్ ఆర్టీఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్ ఐపీఎస్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో అత్యధిక శాతం మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని తెలిపారు. అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్య చర్యలు కుటుంబాలకు తీరని నష్టం కలిగిస్తున్నాయన్నారు. బాలానగర్, కూకట్‌పల్లి, మాదాపూర్, మియాపూర్ ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో డీసీపీలు, ఏసీపీలు ఇదే విషయాన్ని పునరుద్ఘాటించారు.

★ **చట్టం చేతిలో ఉంది... రాజీ లేదు....** మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి ఉల్లంఘనలపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు. "రోడ్డుపైకి వచ్చాక కుటుంబాన్ని గుర్తు పెట్టుకోండి" అనే సందేశంతో ప్రజలను చైతన్యపరిచారు. పాదచారులు జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్డు దాటాలని, వాహనదారులు అన్ని అనుమతులు, పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

★ **ప్రతిజ్ఞతో ముగిసిన కార్యక్రమాలు....** "మోటారు వాహన చట్టంలోని రోడ్డు నియమాలను కచ్చితంగా పాటిస్తానని, ఇతరుల శ్రేయస్సును గౌరవిస్తానని, ప్రమాదాలు జరగకుండా నా బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తానని" ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. 'ప్రతి ప్రయాణం సురక్షితంగా ముగియాలనే సంకల్పంతో' సైబరాబాద్ పోలీసులు ప్రజలతో కలిసి రహదారి భద్రత ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని సీపీ డాక్టర్ ఎం. రమేష్ స్పష్టం చేశారు.



# ఘనంగా 'ఏస్ టెక్–2026' ఎక్స్‌పో ప్రారంభం






**హైటెక్స్ వేదికగా నిర్మాణ, డిజైన్ రంగాల వినూత్న ప్రదర్శనలకు శ్రీకారం**

**శేరిలింగంపల్లి, జనవరి 23 (సిటీటైమ్స్):**

హైదరాబాద్‌ను ఆసియాలోనే ప్రముఖ నిర్మాణ, ఆర్కిటెక్చర్ కేంద్రంగా నిలబెట్టే దిశగా మరో కీలక అడుగు పడింది. మాదాపూర్ డివిజన్ పరిధిలోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నిర్వహిస్తున్న 'ఏస్ టెక్ హైదరాబాద్-2026' ఎక్స్‌పోను రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఘనంగా ప్రారంభించారు. జనవరి 23 నుంచి 25 వరకు జరుగనున్న ఈ ఎక్స్‌పోలో నిర్మాణం, ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్, ఇంటీరియర్స్ రంగాలకు చెందిన అత్యాధునిక సాంకేతికతలు, వినూత్న ఉత్పత్తులు, డిజైన్ పరిష్కారాలు ఒకే వేదికపై ప్రదర్శించబడుతున్నాయి. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ, 'ఏస్ టెక్ హైదరాబాద్-2026' ఆసియాలోనే ప్రముఖ ఆర్కిటెక్చర్, డిజైన్, నిర్మాణ సామగ్రి ఎక్స్‌పోలలో ఒకటిగా గుర్తింపు పొందుతోందని తెలిపారు. భవన నిర్మాణం, ఇంటీరియర్స్, ఇంజనీరింగ్ రంగాల్లోని తాజా ఆవిష్కరణలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఉత్పత్తి ప్రారంభాలు ఈ ఎక్స్‌పోలో ప్రదర్శించబడటం పరిశ్రమకు ఎంతో ఉపయోగకరమన్నారు. పరిశ్రమ నాయకులతో నెట్‌వర్కింగ్, జ్ఞాన-భాగస్వామ్య సమావేశాలు, అనుభవాల పంచకం వంటి అంశాలు ఈ కార్యక్రమాన్ని మరింత విలువైనదిగా మార్చుతున్నాయని చెప్పారు. భవన నిర్మాణం, డిజైన్ రంగాల్లో పనిచేస్తున్న నిపుణులు, వ్యాపారవేత్తలు, వినియోగదారులకు ఇది ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తుందన్నారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా నిర్మాణ సామగ్రి, డిజైన్ పరిష్కారాలు ఒకే చోట లభించడం ఈ ఎక్స్‌పో ప్రత్యేకతగా పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ అగ్రభాగాన దూసుకెళ్తోందని, అలాంటి నగరంలో ఈ తరహా ఎక్స్‌పోలు జరగడం పరిశ్రమ అభివృద్ధికి దోహదపడుతుందని ఆరెకపూడి గాంధీ స్పష్టం చేశారు.

# వీరభద్రుని సన్నిధిలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి

**భీమదేవరపల్లి, జనవరి 22 ( సిటీ టైమ్స్)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామిని మాజీ కార్మిక, పర్యాటక శాఖ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి దంపతులు దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ బొజ్జపురి అశోక్ ముఖర్జీ, అర్చకులు రాజయ్య రాంబాబు ఆధ్వర్యంలోని పెద్దిరెడ్డి దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి వారిని దర్శనం చేయించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ తాను వీరభద్రుని కృపతో హుజురాబాద్ నియోజకవర్గం నుండి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిగా పని చేశారని తన హయాంలో వీరభద్ర స్వామి దేవాలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేశానని ఆయన అన్నారు. భవిష్యత్తులో కూడా కొత్తకొండ అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని ఆయన హామీ ఇచ్చారు



# మట్టపల్లిలో గవర్నర్ పర్యటన

## చిన్నారులతో మమేకం... మహిళా సంఘాలపై ప్రశంస





**సూర్యాపేట, జనవరి 23 (సిటీటైమ్స్):**

తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూర్యాపేట జిల్లా మట్టపల్లిలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ విభాగాల ప్రదర్శన స్టాళ్లను పరిశీలించిన గవర్నర్, సహజ వ్యవసాయం, వ్యవసాయాభివృద్ధి, మహిళా స్వయం సహాయక సంఘాలు అమలు చేస్తున్న కార్యక్రమాలపై వివరాలు తెలుసుకున్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో మహిళా సంఘాల పాత్ర కీలకమని ప్రశంసిస్తూ, సుస్థిర అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిజిటల్ లెర్నింగ్, కోడింగ్ కార్యక్రమాలను ప్రదర్శించిన పాఠశాల చిన్నారులతో గవర్నర్ మమేకమై మాట్లాడి, వారి ప్రతిభను అభినందించారు. భవిష్యత్‌కు సిద్ధమయ్యే విద్యలో ప్రభుత్వ పాఠశాలలు ముందడుగు వేయడం అభినందనీయమని అన్నారు. ఈ పర్యటనలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎస్సీ-ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో పాటు జిల్లా అధికారులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# పెబ్బేర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించిన ప్రిన్సిపాల్ భద్రాసేన్





**వనపర్తి టౌన్ సిటీ టైమ్స్ జనవరి 23**

ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరులో శుక్రవారం రోజున మెగా పేరెంట్ మీటింగ్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ వారి ఆదేశానుసారంను మెగా పేరెంట్ మీటింగ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేర్ ప్రిన్సిపాల్ భద్రాసేన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. తల్లిదండ్రుల తోపాటు అధ్యాపకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ భద్రాసేన్ మాట్లాడుతూ మీయొక్క పిల్లలను రెగ్యులర్గా కళాశాలకు, గైరాజర్ కాకుండా విద్యార్థులను పంపాలని, పిల్లల రోజువారి చెడు మంచి అలవాట్లను గమనించాలని, పిల్లల చదువు యొక్క పరీక్షల ఉత్తీర్ణత శాతాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, లెక్చరర్స్ తో టచ్ లో ఉండాలని తల్లిదండ్రులకు సూచించడం జరిగింది. మీ సహకారంతో ఇంకా విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వగలమని తెలిపారు. **విద్యార్థుల తల్లిదండ్రులతో ఈ క్రింది అంశాలను చర్చించి ఆచరణలో ఉంచాలని నిర్ణయించడం జరిగింది.** 1.విద్యార్థుల అభివృద్ధి గురించి చర్చ. 2 . చదువులో, ప్రవర్తనలో మార్పులపై తల్లిదండ్రులతో చర్చ. 3. విద్యార్థుల అలసత్వం సమస్యలు, క్రియాశీలక నిర్ణయాల కార్యక్రమాలపై చర్చ.4.తల్లిదండ్రుల భాగస్వామ్యం, తల్లిదండ్రులు బోధకుల మధ్య అవగాహన పెరుగుతుంది.5.విద్యార్థుల తల్లిదండ్రుల వారి సలహాలు, అభిప్రాయాల ఆధారంగా పాఠశాల పనితీరు మెరుగవుతుంది.6.పిల్లలలో మంచి ప్రవర్తనతో పాటు చదువుల పోటీ భావం పెరుగుతుంది.7.పిల్లలు చదువులు పట్ల అశ్రద్ధగా ఉండే కారణాలు మీకు మాకు తెలిసి వస్తాయి 8.పిల్లలు ఎక్కడ వారి సమయాన్ని వృధాగా కోల్పోతున్నారు. 9.విద్యార్థుల భావి జీవితంలో గురించి, ప్రతిష్టంగా మీరు మేము అవగాహనతో నిర్మాణం చేపట్టే చర్యల గురించి అవగాహన నిర్ణయాలు తీసుకోవడం.10. కళాశాలకు విద్యార్థులు రాకుంటే జరగబోయే నష్టాల గురించి అవగాహన గురించి చర్చించడం జరిగింది. **తల్లిదండ్రులు మెగా పేరెంట్ మీటింగ్లో పాల్గొనడం వలన ఈ క్రింది అంశాలు మెరుగవుతాయని కళాశాల అధ్యాపకులు తెలిపారు......** 1.విద్యార్థి భవిష్యత్తు ప్రకాశవంతం అవుతుంది.2 . బోధకులకి తల్లిదండ్రుల సహకారం లభిస్తుంది. 3.అభ్యాస బోధన శైలులు మెరుగుపడతాయి.4.విద్యార్థుల బలహీనతలు సరిదిద్దబడతాయి. 5.కళాశాలలో ఇంటిలో సమాజంలో విద్యార్థి క్రియాశీల క్రమశిక్షణ మెరుగవుతుంది.6.కళాశాలకు గైర్హాజర్ అయ్యే విద్యార్థులు ప్రభుత్వం నుండి వచ్చే బెనిఫిట్స్ను కోల్పోవడం జరుగుతుంది. అని ఓబుల్ రెడ్డి , కృష్ణయ్య అధ్యాపకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా గెస్ట్ గా పెబ్బేరు మండల తాసిల్దార్ మెగా పేరెంట్స్ మీటింగ్లో పాల్గొని మాట్లాడుతూ మీ పిల్లలను క్రమం తప్పకుండా కళాశాల పంపాలని అప్పుడే వారి భావి జీతం బాగుంటుందని తెలిపారు. ఈ మెగా పేరెంట్ మీటింగ్లో విద్యార్థుల తల్లిదండ్రులు ,మరియు విద్యార్థిని విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు, బోధినేతల సిబ్బంది పాల్గొన్నారు.

# మదర్ అఫ్ మానవ సేవ



**రాందేవ్ రావు హాస్పిటల్ వ్యవస్థాపకురాలు**
**శివానంద రెహబిలిటేషన్ ద్వారా కుష్ఠు రోగులకు సేవలు**
**ఘనంగా రాణి కుముదిని దేవి 115వ జయంతి**

"తాను మొదలు పెట్టిన సేవ నీటి బిందువు అంతటిది కావొచ్చు ... కానీ నేడు అది సాగరమంత అయ్యింది. కన్న వారే పట్టించుకోని కుష్ఠు రోగుల పాలిట కన్న తల్లిగా మారింది. సేవే తన మార్గం అని సమాజానికి చాటి చెప్పింది. శివానంద రెహబిలిటేషన్ ద్వారా కుష్ఠు రోగులకు సేవలు అందించడంతో పాటు అందుబాటు ధరలకే సామాన్యులకు వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో రాందేవ్ రావు హాస్పిటల్ ని స్థాపించారు. సజీవంగా లేకపోయినా ఆమె పేరు మాత్రం సేవా రూపం లో ఇప్పటికీ నిలిచే ఉంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆ పేరే రాణి కుముదిని దేవి. ఆమె 115వ జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు."

**కూకట్ పల్లి, సిటీ టైమ్స్:**

సమాజంలో ప్రజలకు కనీసం వైద్య సేవలు అందకపోవడం, కుష్ఠు రోగులను చూసే వారు లేకపోవడం, పేదరికంలో ఉన్నవారికి వైద్యం దూరం కావడం ఇలా ఎన్నో సంఘటనలు చూసిన ఓ మహిళ తన సంకల్పంతో సేవ అనే కార్య దీక్ష కు పూనుకున్నారు. ఎలాగయినా సరే వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రాందేవ్ రావు ఆసుపత్రిని, శివానంద రెహబిలిటేషన్ స్థాపించారు. నేడు కూకట్ పల్లి లో ఎంతో పేరు గాంచిన ఆసుపత్రిగా రాందేవ్ రావ్ హాస్పిటల్ తనదయిన ముద్ర వేసుకోంది. సదరు హాస్పిటల్ వ్యవస్థాపకురాలు రాణి కుముదిని దేవి 115వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివనంద రెహబిలిటేషన్ హోమ్, రాందేవ్ రావు హాస్పిటల్, కుముదిని దేవి స్కూల్ అండ్ కాలేజ్ అఫ్ నర్సింగ్ లో వివిధ కార్యక్రమాలు జరిపారు. హాస్పిటల్ ఏండి డా.కమలాకర్ ఆమె విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాలను ప్రారంభించారు. హాస్పిటల్ యాజమాన్యం, వైద్య సిబ్బంది, నర్స్ లు, అడ్మినిస్ట్రేషన్, ఆసుపత్రిలో పనిచేసే ఇతర వివిధ విభాగాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని రాణి కుముదిని దేవి కి నివాళులు అర్పించడంతో పాటు ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా శివానంద రెహబిలిటేషన్ కి ట్రెషరర్ గా వ్యవహరించిన జగన్ మోహన్ రెడ్డి సతీమణి పరిమళ జగన్ మోహన్ రెడ్డి పేరు మీద ఉచిత శివానంద ఫిజియో రిహబ్ సెంటర్ ని ప్రదీప్ చౌదరిప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సి ఈ ఓ యోబు మాట్లాడుతూ కుముదిని దేవి అతి తక్కువ ధరలకే ప్రజలకు వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో రాందేవ్ రావు ఆసుపత్రిని స్థాపించారని. ఏ లక్ష్యంతో ఆమె ఈ ఆసుపత్రిని స్థాపించారో నేడు అదే లక్ష్యంతో తాము వైద్య సేవలు కొనసాగిస్తున్నామని తెలిపారు. హాస్పిటల్ సి ఈ ఓ గా పనిచేయడం తనకు గర్వంగా ఉందన్నారు. అనంతరం రాణి కుముదిని దేవి స్కూల్ అండ్ కాలేజీ అఫ్ నర్సింగ్ లో కొత్తగా ప్రవేశించిన బి ఎస్ సి మరియు జి ఎన్ ఏం విద్యార్థిని విద్యార్థులకు లాంప్ లైటింగ్ వెడకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రంతిదేవ్ రావు, మీరా రావు, విక్రందేవ్ రావు, జ్యోతి రావు, విజయ లక్ష్మి, పృథ్వీరెడ్డి, భారతి రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, అపర్ణ రావు, ప్రశాంత్ రెడ్డి, మేరీ డేవిడ్, కాలేజీ ప్రిన్సిపాల్ అర్చన, కాలేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో కళా సంబరాలు

## సామాజిక ప్రతిబింబానికి కళ శక్తివంతమైన మాధ్యమం: గవర్నర్





**శేరిలింగంపల్లి, జనవరి 23 (సిటీటైమ్స్):**

మాదాపూర్‌లోని స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో ప్రముఖ కళాకారిణి శాలిని యాదవ్ నిర్వహించిన కళా ప్రదర్శన ప్రారంభోత్సవానికి తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రదర్శనలోని కళాఖండాలను గమనించిన గవర్నర్, వాటిలో వ్యక్తమైన సృజనాత్మకత, భావవ్యక్తీకరణ, సమకాలీన సామాజిక అంశాల ప్రతిఫలనం ప్రశంసనీయమని అన్నారు. సమాజాన్ని ఆలోచింపజేసే శక్తి కళకు ఉందని, అది సంస్కృతి-సామాజిక చైతన్యానికి దోహదపడుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో దృశ్యకళలను ప్రోత్సహించడంలో స్టేట్ గ్యాలరీ ఆఫ్ ఆర్ట్ డైరెక్టరేట్ చేస్తున్న కృషి అభినందనీయమని గవర్నర్ పేర్కొన్నారు. కళాకారులకు వేదికలు కల్పించడం ద్వారా కొత్త ప్రతిభ వెలుగులోకి వస్తుందని, కళ ద్వారా సామాజిక భావాలు బలంగా వ్యక్తమవుతాయని తెలిపారు. వివిధ థీమ్స్, శైలులతో రూపొందించిన ఈ కళా ప్రదర్శన కళాభిమానులకు సమృద్ధమైన సాంస్కృతిక అనుభూతిని అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి శాఖకు చెందిన ఉన్నతాధికారులు, ప్రముఖ కళాకారులు, కళా విమర్శకులు, కళాభిమానులు పాల్గొన్నారు.

# ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడంలో రిటర్నింగ్ అఫీసర్లదే కీలక పాత్ర





**ఎన్నికల నిబంధనలు రిటర్నింగ్ అధికారికి క్షుణ్ణంగా తెలిసి ఉండాలి**
**ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి బ్యూరో సిటి టైమ్స్ జనవరి 23**

త్వరలో జరుగబోయే పురపాలక ఎన్నికలు సజావుగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించడంలో రిటర్నింగ్ అధికారి కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. అందుకే ప్రతి రిటర్నింగ్ అధికారి ఎన్నికల నిబంధనలు క్షుణ్ణంగా అర్థం చేసుకొని ఏమైనా అనుమానాలు ఉంటే ఇక్కడే నివృత్తి చేసుకోవాలని ఆదేశించారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో మాష్టర్ ట్రైనర్ ద్వారా రిటర్నింగ్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ మున్సిపల్ ఎన్నికలు రాజకీయ పార్టీల గుర్తుతో ఉంటాయని, రిటర్నింగ్ అధికారులు చాలా జాగ్రత్తగా తమ విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ ప్రక్రియలో చాలా అనుమానాలు వస్తుంటాయని, అభ్యర్థులకు గుర్తులు ఏవిధంగా కేటాయించాలి, క్రమ సంఖ్య ఎలా ఉండాలి వంటి అనుమానాలు వస్తాయి అనుమానంతో తప్పులు చేయకుండా నిబంధనల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని రిటర్నింగ్ ఆఫీసర్లకు వివరించారు. అనేక ఉదాహరణలతో కలెక్టర్ రిటర్నింగ్ అధికారులకు అవగాహన కల్పించారు.నామినేషన్ వేసేందుకు వచ్చిన ప్రతి పోటీ దారుకి ఎన్నికల్లో పోటీ చేసే విధంగా అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నామినేషన్ వేసేందుకు వచ్చిన అభ్యర్థి తో పాటు ప్రతిపాదకుడు, మరో వ్యక్తి కలిపి ముగ్గురిని రిటర్నింగ్ అధికారి గదిలో అనుమతించాలని సూచించారు. నామినేషన్ సరిగ్గా ఇచ్చేవిధంగా అవగాహన కల్పించాలని నామినేషన్ పత్రంలో ఏమైనా తప్పులు, లోపాలు ఉంటే పరిశీలించి నోటీస్ ఇవ్వాలని సూచించారు. జనరల్ కేటగిరీ వారు పోటీ చేసేందుకు 2500లు ఎస్సి, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం రాయితీ ఉంటుందన్నారు. పోటీ చేసే అభ్యర్థుల పేర్లు సంబంధిత మున్సిపాలిటీ ఓటరు జాబితాలో ఉండాలని అన్నారు.నామినేషన్ పత్రాలు స్వీకరించే రోజు నుంచి స్కృటిని , వితడ్రా, గుర్తులు కేటాయింపు వరకు ప్రతి చోట రిటర్నింగ్ అధికారి తీసుకోవాల్సిన బాధ్యతలు, ఎన్నికల నిబంధనల పై అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, వనపర్తి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆత్మకూరు, అమర్చింత, కొత్తకోట, పెబ్బేరు మున్సిపల్ కమిషనర్లు, శిక్షణ నోడల్ అధికారి రామ మహేశ్వర్ రెడ్డి, ట్రైనర్ శ్రీనివాసులు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సెరినిటీ స్కూల్ లో సామూహిక అక్షరాభ్యాసం




**నాగారం, జనవరి23,(సిటీ టైమ్స్):**

వసంత పంచమి సందర్భంగా నాగారం సెరినిటీ మోడల్ స్కూల్ లో నోముల వసంత జంగారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని సతీ సమేతంగా పాల్గొనీ ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ వసంత పంచమి మాఘ శుద్ధ పంచమి నాడు జరుపబడును. దీనిని శ్రీ పంచమి అని మదన పంచమి అని కూడా అంటారు. మాఘశుద్ధ పంచమి సరస్వతీదేవి జన్మించిన రోజున సరస్వతి దేవికి పూజ చేస్తే అన్ని మంచి జరుగుతుందని,ఈ పండుగ యావత్ భారతదేశంలో విశేషముగా జరుపుకుంటారనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు భక్తి శ్రద్ధలతో సామూహిక అక్షరాభ్యాసం పూజలు నిర్వహించారు.

## సమ్మక్క సారలమ్మ జాతరకు ఏర్పాట్లు పూర్తి

**భీమదేవరపల్లి, జనవరి 23 ( సిటీ టైమ్స్)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలోని సమ్మక్క సారలమ్మ జాతరకు ఏర్పాటు పూర్తయ్యాయని ఉత్సవ కమిటీ చైర్మన్ లక్ష్మణ్ నాయక్ తెలిపారు కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్లు మాడిశెట్టి కుమారస్వామి, పిడిశెట్టి కనకయ్య తదితరులు శుక్రవారం నాడు వన దేవతల గద్దెలను పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ సమ్మక సరళమ్మ జాతరకు ఏర్పట్లు పూర్తయి అని వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఆయన తెలిపారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి.. కార్పొరేటర్ మెట్టు కుమార్



**పటాన్‌చెరు, జనవరి 23 (సిటీటైమ్స్):**

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ.. సకాలంలో పూర్తి చేసే ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎం.జీ రోడ్ లో జరుగుతున్న చివరి దశ సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఎం.జీ రోడ్డు అంబేద్కర్ విగ్రహం నుండి మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ వరకు జిహెచ్ఎంసీ నిధులతో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు చివరి దశకు వచ్చాయని తెలిపారు. సకాలంలో పూర్తిచేసే ప్రజలకు అందుబాటులోకి సీసీ రోడ్డు ను తీసుకువచ్చే విధంగా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సందీప్ గిరి గోస్వామి ,సన్నీ యాదవ్ ,అఫ్జల్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి సీఐగా పదవి బాధ్యతలు చేపట్టిన కె.సుగంధ రత్నం

### శుక్రవారం రోజు అధికారికంగా పదవి బాధ్యతలు స్వీకరణ

### ప్రజా భద్రతకు ప్రాధాన్యత ఇస్తామని హామీ

**వనపర్తి క్రైమ్ సిటీ టైమ్స్ జనవరి 23**




శుక్రవారం రోజు వనపర్తి పోలీస్ సర్కిల్‌కు నూతన సీఐగా సుగంధ రత్నం పదవి బాధ్యతలు స్వీకరించారు. సుగంధ రత్నం మహబూబ్ నగర్ జిల్లా సిసిఎస్ గా విధులు నిర్వహిస్తూ వనపర్తి సీఐగా బదిలీపై వచ్చారు. వనపర్తి సిఐగా ఉన్న కృష్ణయ్య డిఐజి కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన వనపర్తి సీఐ కార్యాలయంలో అధికారికంగా చార్జ్ తీసుకున్నారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ విధులు నిర్వర్తిస్తామని సీఐ సుగంధ రత్నం తెలిపారు.వనపర్తి పోలీస్ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అత్యంత అవసరం. పోలీసు-ప్రజల మధ్య సమన్వయం ఉంటేనే నేరాలకు అడ్డుకట్ట వేయగలం. ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని న్యాయంగా, వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని. శాంతి యుతమైన వనపర్తి కోసం ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

## రుణం చెల్లించలేదని ఇల్లు జప్తు.. ఫైనాన్స్ సంస్థ తీరుతో యజమాని ఆత్మహత్య

సిటీటైమ్స్ నెట్‌వర్క్ : ప్రైవేటు ఫైనాన్స్ సంస్థ ఇల్లు జప్తు చేసిందనే అవమాన భారంతో ఇంటి యజమాని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కృష్ణా జిల్లా పెదపారుపూడి మండలంలోని యలమర్రులో శుక్రవారం ఇది జరిగింది. గ్రామానికి చెందిన హరి ఓంప్రసాద్ (44) ఇంటి నిర్మాణం కోసం రెండేళ్ల క్రితం రూ.10,98,000 విజయవాడలోని ఓ ప్రైవేటు ఫైనాన్స్ సంస్థ నుంచి రుణం తీసుకున్నారు. ఇందులో కొంత చెల్లించారు. గత సంవత్సరం నుంచి ఆర్థిక ఇబ్బందుల వల్ల మిగతా రుణం కట్టలేకపోయారు. దీంతో ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు కోర్టుకు వెళ్లగా అనుకూలంగా ఉత్తర్వులు వచ్చాయి. గురువారం ఉదయం ఓంప్రసాద్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు వాటిని చూపించి.. ఇంటి గోడకు ఉత్తర్వుల ప్రతిని అంటించి ఇంటికి తాళం వేశారు. ఈ అవమానాన్ని భరించలేక ఓంప్రసాద్ శుక్రవారం తెల్లవారుజామున గ్రామంలోని రామాలయం గుమ్మానికి ముందు ఉన్న గేటుకు టవల్‌తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతుడికి భార్య స్వప్న, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఓంప్రసాద్ వ్యవసాయ కూలీ. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.శ్రీధర్ బాబు తెలిపారు.

# యువతకు స్ఫూర్తి ప్రదాత సుభాష్ చంద్రబోస్

### - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### - 76 మీటర్ల జాతీయ పతాక ప్రదర్శన

**పటాన్‌చెరు, జనవరి 23 (సిటీటైమ్స్):**

స్వాతంత్ర సమరయోధుడు,యువతకు స్ఫూర్తి ప్రదాత సుభాష్‌చంద్రబోస్ అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని యువజన వికాస సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి, 76 మీటర్ల జాతీయ పతాక ప్రదర్శన, ర్యాలీ కార్యక్రమాన్ని జెండా ఊపి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఆంగ్లేయుల పాలన నుండి దేశాన్ని విముక్తి చేసిన మహోన్నత నాయకులలో సుభాష్ చంద్రబోస్ ఒకరిని అన్నారు. ఆయన జీవితం నేటితరం యువతకు స్ఫూర్తిదాయకామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, యువజన వికాస సమితి అధ్యక్షులు విజయ్, ప్రధాన కార్యదర్శి విజయ్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అశోక్, పృథ్వీరాజ్, శ్రీధర్ చారి, రుద్రారం శంకర్, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం: ఎమ్మెల్యే

### - ఐదు ఎకరాలలో డంపింగ్ యార్డ్

**పటాన్‌చెరు, జనవరి 23 (సిటీటైమ్స్):**

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్ పూర్, పటాన్ చెరు బల్దియా సర్కిళ్ల పరిధిలో చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో అమీన్ పూర్, పటాన్ చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్లతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు సర్కిళ్ల పరిధిలో చెత్త డంపింగ్ సమస్య జటిలంగా మారుతోందని వారు ఎమ్మెల్యే జీఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు ఎమ్మెల్యే జీఎంఆర్ స్పందిస్తూ బల్దియా పరిధిలో ఇటీవల నూతనంగా ఏర్పడిన ఐదు డివిజన్ ల తో పాటు మిగిలిన నాలుగు డివిజన్ ల పరిధిలో సేకరించిన చెత్తను డంపింగ్ చేసేందుకు ఐదు ఎకరాలు కేటాయించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామని తెలిపారు. భూమి కేటాయించే వరకు.. ఇప్పటి వరకు చెత్త డంపింగ్ నిర్వహించిన రాంకీ సంస్థ ద్వారానే కార్యకలాపాలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ ను కోరినట్లు తెలిపారు. అమీన్ పూర్ డివిజన్ పరిధిలో చెత్త డంపింగ్ మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన కమిషనర్ కు తెలిపారు. చెత్త డంపింగ్ కోసం శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో అమీన్ పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, పటాన్ చెరు డిప్యూటీ కమిషనర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# చట్టసభల్లో ఓబీసీ రిజర్వేషన్ల సాధనకు జాతీయ స్థాయిలో మరో ఉద్యమం





### సామాజిక న్యాయం కోసం బీసీల ఆత్మగౌరవ పోరాటానికి దేశవ్యాప్త పిలుపు

### జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి

**హైదరాబాద్, జనవరి 23, (సిటీ టైమ్స్):**

పార్లమెంటులో ఓబీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు సాధించుకునే వరకు దేశవ్యాప్తంగా జాతీయ ఉద్యమాన్ని కొనసాగిస్తామని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుండ్ర కుమారస్వామి స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ ఆధ్వర్యంలో జాతీయస్థాయి ఓబీసీ సెమినార్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుండ్ర కుమారస్వామి పాల్గొన్నారు. ఆయనతో పాటు మాజీ అడిషనల్ కలెక్టర్ రాజేశం, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ రమాదేవి, తెలంగాణ సీపీఐ అధ్యక్షుడు వెంకటస్వామి, జాతీయ బీసీ దళ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాజేష్ యాదవ్, వెంకటరమణతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఓబీసీ ఉద్యమ నేతలు, మేధావులు, కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఓబీసీల సామాజిక, విద్యా, రాజకీయ అభ్యున్నతి, చట్టసభల్లో రిజర్వేషన్లు, కేంద్ర ప్రభుత్వ వైఖరి వంటి కీలక అంశాలపై ఈ సదస్సులో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ, కేంద్రంలో వెంటనే ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, అది ఓబీసీల న్యాయమైన డిమాండ్ అని స్పష్టం చేశారు. స్వాతంత్ర్య ఉద్యమం తరహాలో బీసీ ఆత్మగౌరవ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా రగిలిస్తామని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచేలా బీసీలు తమ హక్కులు సాధించుకుంటారని హెచ్చరించారు. బీసీ వర్గాల్లో పెరుగుతున్న రాజకీయ చైతన్యం దేశవ్యాప్తంగా మరో విప్లవానికి నాంది పలుకుతోందని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని, చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని డిమాండ్ చేశారు. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లును ఆమోదించి, చట్టసభల్లో న్యాయమైన రిజర్వేషన్లు కల్పించాలని స్పష్టం చేశారు. పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ల బిల్లును తీసుకువచ్చి షెడ్యూల్-9లో చేర్చకపోతే, అన్ని రాష్ట్రాల్లోని బీసీ మద్దతుదారులను కలుపుకొని దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దశాబ్దాలుగా బీసీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబాటుకు గురయ్యారని, స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు దాటినా దేశ జనాభాలో మెజారిటీగా ఉన్న బీసీలకు ఇప్పటికీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం రాజకీయ కుట్రేనని విమర్శించారు.బీసీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అనేక పార్టీలు గతంలో చరిత్రహీనులుగా కాలగర్భంలో కలిసిపోయాయని గుర్తు చేస్తూ, ఇప్పటి పాలకులు కూడా ఆ పాఠాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. సామాజిక న్యాయం సాధించే వరకు, చట్టసభల్లో ఓబీసీలకు న్యాయమైన వాటా దక్కే వరకు ఈ పోరాటం ఆగదని, బీసీల ఆత్మగౌరవ ఉద్యమం రానున్న రోజుల్లో దేశ రాజకీయాలను మలుపు తిప్పుతుందని దుండ్ర కుమారస్వామి స్పష్టం చేశారు.

## ఈవీ చార్జింగ్ స్టేషన్ల ద్వారా యువతకు ఉపాధి : గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్‌చెరు, జనవరి 23 (సిటీటైమ్స్):**

పర్యావరణ పరిరక్షణ, ఇంధన పొదుపు అంశాలలో విద్యుత్ వాహనాలు గణనీయమైన ప్రగతి సాధిస్తున్నాయని.. భవిష్యత్తు అంతా విద్యుత్ వాహనాలదేనని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫిల్లింగ్ స్టేషన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జిఎంఆర్ థండర్ ఈవి చార్జింగ్ స్టేషన్ ను శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో ఇటీవల విద్యుత్ వాహనాల వినియోగం పెరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యుత్ వాహనదారుల సౌకర్యార్థం చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం వ్యక్తిగత, ప్యాసింజర్ వాహనాల కొనుగోలులో విద్యుత్ వాహనాలకే వినియోగదారులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో థండర్ ప్లస్ సంస్థ సీఈఓ రాజు, జనరల్ మేనేజర్ సతీష్, రాకేష్, భద్రాల భాస్కర్ రెడ్డి, శ్రీనాథ్, కౌశిక్, శ్రేయ, తదితరులు పాల్గొన్నారు.



# నల్లపోచమ్మ దేవాలయంలో... వసంత పంచమి వేడుకలు



**హైదరాబాద్, జనవరి 23, (సిటీ టైమ్స్):**

కోఠి బ్యాంక్ స్ట్రీట్, రాణి పార్క్ సమీపంలోని శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో వసంత పంచమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆలయ రెండవ వార్షికోత్సవం సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక ఉత్సాహంతో చండీ హోమం నిర్వహించారు. హోమం అనంతరం దేవాలయ కమిటీ, బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు నేతృత్వంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీకాంత్, సాయి, రామేశ్వర్, నరేష్, విజయ్, పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొని అమ్మ వారి ఆశీస్సులు పొందారు.

# జీహెచ్ఎంసి ఎన్నికల్లో బర్కత్ పుర డివిజన్ బీజేపీ నుంచి సూర్యప్రకాష్ సింగ్



**హైదరాబాద్, జనవరి 23, (సిటీ టైమ్స్):**


రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో అంబర్ పేట నియోజకవర్గం బర్కత్ పుర డివిజన్ నుంచి బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థిగా పార్టీ అధిష్టానం ఆదేశిస్తే తాను పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కోశాధికారి ఎ. సూర్యప్రకాష్ సింగ్ వెల్లడించారు. శుక్రవారం బర్కత్ పుర లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం ప్రచారం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అంబర్ పేట్ నియోజకవర్గ పరిధి లోని బస్తీలు, కాలనీలతో పాటు అనేక ప్రాంతాల్లో బీజేపీని బలపర్చేందుకు గత 15 సంవత్సరాలుగా క్రియాశీలకంగా పనిచేస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించిన బిజెపి అధిష్టానం తనను కార్పొరేటర్ అభ్యర్థిగా బరిలో దింపేందుకు సానుకూలంగా స్పందిస్తున్నట్లు తెలిపారు. బర్కత్ పుర డివిజన్ ప్రజల ఆశీస్సులతో తాను పోటీ చేసి ఘన విజయం సాధిస్తానని ఎ. సూర్యప్రకాష్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు.




**జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం పన్వర్ హాల్ లో జీహెచ్ఎంసీ లోని విభాగాల ఉద్యోగులతో అదనపు కమిషనర్ లు వేణు గోపాల్ ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ మంగ తాయారు, విజిలెన్స్ అదనపు ఎస్పీ నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.**

**(హైదరాబాద్, సిటీ టైమ్స్ )**

# బంగారం మరింత పైకి.. ఒక్క రోజులో రూ.5 వేలు జంప్



హైదరాబాద్, సిటీటైమ్స్ ; తగ్గినట్లే తగ్గిన బంగారం ధర మళ్లీ పెరిగింది. గ్రీన్‌లాండ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం మారిన వేళ తగ్గుముఖం పట్టిన పసిడి ధర మళ్లీ పైకెగిసింది. డెన్మార్క్ అధీనంలోని ద్వీపాన్ని బలప్రయోగం ద్వారా స్వాధీనం చేసుకోబోమని ట్రంప్ ప్రకటించడంతో.. నిన్న బంగారంలో లాభాల స్వీకరణ కనిపించింది. అయితే, అది ఒక్క రోజుకే పరిమితమైంది. ఇరాన్ చుట్టూ అమెరికా బలగాలు మోహరించడంతో మరోసారి అంతర్జాతీయంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించి మదుపర్లు బంగారం వైపు పెట్టుబడులను మళ్లిస్తున్నారు. బంగారానికి పెరిగిన డిమాండ్ కారణంగా మళ్లీ దీని ధర పెరిగింది. అంతర్జాతీయ విపణిలో బంగారం ధర ఔన్సు 5 వేల డాలర్లకు చేరువైంది. ప్రస్తుతం 4,945 డాలర్ల వద్ద కొనసాగుతోంది. దీన్ని అనుసరించి దేశీయంగా బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల మేలిమి పసిడి రూ.1,59,954 పలుకుతోంది. గురువారంతో పోలిస్తే ఒక్క రోజులోనే పసిడి రూ.5వేలు పెరిగింది. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1.41 లక్షలుగా ఉంది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి ఔన్సు 98 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.3.25 లక్షలుగా ఉందని బులియన్ వర్గాలు పేర్కొంటున్నాయి.

# గ్రామాల్లో ప్రజలంతా సమానమే





**పార్టీలకతీతంగా పని చేద్దాం**
**గ్రామాల్లో సర్వోత్తముఖాభివృద్ధి సాధిద్దాం**
**సర్పంచుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో**
**ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి బ్యూరో**
**సిటి టైమ్స్ జనవరి 23**

గ్రామాలలోని ప్రజలందరూ మనకు సమానమేనని పార్టీలకతీతంగా పనిచేసి గ్రామాలలో సర్వోతో ముఖాభివృద్ధి సాధించాలని వనపర్తి శాసనసభ్యుల తూడి మేఘారెడ్డి అన్నారు గత ఐదు రోజులుగా వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఖిల్లా ఘణపురం, పెద్దమందడి, కొత్తకోట, మదనాపురం, అమరచింత, ఆత్మకూర్, గోపాల్పేట మండలం సంబంధించిన 133 మంది సర్పంచులకు వనపర్తి శివారులోనీ (YTC) యూత్ ట్రైనింగ్ సెంటర్లో కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశానికి శుక్రవారం ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు శిక్షణ తరగతులకు వచ్చిన సర్పంచులందరికీ ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు గ్రామాల్లో నెలకొనే పరిసరాల పరిశుభ్రత, తాగునీటి సమస్య, వీధి దీపాల ఏర్పాట్లు, మురికి కాలువలో ఏర్పాటు పరిశుభ్రత, కరెంటు ట్రాన్స్ఫార్మర్లు, లాంటిd సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని ఆయన సూచించారు.గ్రామాల్లో చేపట్టే ప్రతి పనిలో వార్డు సభ్యులను భాగస్వాములు చేయాలని ఎమ్మెల్యే సూచించారు నిర్వహించే గ్రామ సభల్లో సంబంధిత అధికారులందరినీ హాజరయ్యాలా చూడాలని ఎమ్మెల్యే సూచించారు గ్రామ వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామస్థాయిలోని ఆరోగ్య కేంద్రాల్లో అన్ని మందులు నిల్వ ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత సర్పంచులు లేదని ఆయన పేర్కొన్నారు రైతులకు సంబంధించి భీమాకు కావలసిన వివరాలను ప్రతి ఒక్కరి పొందుపరచాలని వ్యక్తికి ఏదైనా జరిగినప్పుడు మాత్రమే మనం హడావిడిగా అన్ని పత్రాలను జమ చేసేందుకు ఇబ్బంది పడకుండా ముందుగానే భీమాకు సంబంధించిన వివరాలన్నింటినీ సంబంధిత శాఖ అధికారులతో పొందుపరిచేలా చూడాలన్నారు భూ వివరాలకు సంబంధించి ఏదైనా మార్పిడి జరిగినప్పుడు వెంటనే వారి వివరాలను అప్డేట్ చేసేలా చూడాలన్నారు లేదంటే రైతు భరోసా లాంటి పథకాలలో ఇబ్బందులు పడతారని ఆయన పేర్కొన్నారు గ్రామాలలో మహిళా సమైక్య భవనాల నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు స్థల సేకరణ చేయాలని అందుకు సంబంధించి ఎమ్మెల్యేగా తాను భవనాలను మంజూరు చేయిస్తానన్నారు సర్పంచులకు గౌరవ వేతనం పెంపు విషయంలోనూ, సర్పంచు పదవీకాలం ముగిసిన తర్వాత వారికి పింఛన్ ఏర్పాటు చేయించేందుకు సైతం ఉన్న మీ అభ్యర్థనను తాను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు గ్రామస్థాయిలో కావలి కార్ వ్యవస్థను సైతం పటిష్ట పరుస్తామని ఎమ్మెల్యే చెప్పారు ఒక్కసారి సర్పంచులుగా గెలుపొందిన మీరు చేసే సేవ జీవితంలో ప్రతి ఒక్కరు అభినందించేలా ఉండాలని గుర్తుండిపోయేలా ఉండాలని ఆయన సూచించారు జాతీయ ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం అనవసరపు ప్రార్థన చేస్తుందని 60% రాష్ట్రప్రభుత్వం 40% కేంద్ర ప్రభుత్వం పథకంలో భాగస్వాములు అయ్యేవిధంగా ఉండాలని ప్రతిపాదించిన ప్రతిపాదనన సరైంది కాదని ఇందుకు సంబంధించి రేపు జరగబోయే గ్రామసభల్లో ప్రతి ఒక్కరు పాత పద్ధతిలోనే జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని కోరుతూ తీర్మానాలు చేయాలని ఆ తీర్మానాలను తమకు వ్యక్తిగతంగా అందజేస్తే వాటిని ఢిల్లీ వరకు తీసుకుపోయి పాత పద్ధతిలోనే పథకాన్ని కొనసాగించేలా చూడవచ్చునని ఎమ్మెల్యే అన్నారు మొదటి విడతగా చేపట్టిన ఈ శిక్షణ కార్యక్రమంలో మొత్తం 133 గ్రామపంచాయతీల సర్పంచులు పాల్గొన్నారు రెండో విడుదల చేపట్టే శిక్షణ శిబిరంలో మిగతా గ్రామాల సర్పంచులు శిక్షణ పొందనున్నట్లు ఎమ్మెల్యే సూచించారు అనంతరం శిక్షణను పొందిన సర్పంచులందరికీ ఎమ్మెల్యే ద్రౌపత్రాలను పంపిణీ చేశారు కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య, DLPO రఘునాథ్ రెడ్డి, DPO చక్రవర్తి, DRDO DOT రాజు ఆయా మండలాల ఎంపీడీవోలు, గ్రామ సర్పంచులు పాల్గొన్నారు



# అతిపెద్ద ఎన్‌బీటీ నగర్ G+2 మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**– జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్,**
**మేయర్ గద్వాల్ విజయలక్ష్మి**
**చేతుల మీదుగా ప్రారంభం**

**హైదరాబాద్, జనవరి 23,(సిటీ టైమ్స్):**

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఎన్‌బీటీ నగర్‌లో ఖైరతాబాద్‌లోనే అతిపెద్ద G+2 మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌ను జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్, గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిలు శుక్రవారం ప్రారంభించారు.రూ.10 కోట్లతో ఈ సువిశాల మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ను నిర్మించారు .ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, జోనల్ కమిషనర్ ప్రియాంక తదితరులు హాజరయ్యారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఖరీదైన స్థలంలో ఈ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మించడం హర్షణీయమన్నారు.పేద, మధ్యతరగతి ప్రజలపెళ్లిళ్లు, మహిళా సంఘాల సమావేశాలు, ప్రభుత్వ సమావేశాలు, విద్యార్థుల కార్యక్రమాలకు ఈ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.మేయర్‌గా, కార్పొరేటర్‌గా గద్వాల్ విజయలక్ష్మి ఎన్నో అభివృద్ధి పనులు చేసినప్పటికీ ఈ ఫంక్షన్ హాల్ ఆమె జీవితంలో మధుర జ్ఞాపకంగా నిలుస్తుందని ప్రశంసించారు.వసంత పంచమి శుభదినాన ఈ హాల్ ప్రారంభించడం శుభసూచకమని పేర్కొన్నారు.పేదలు, మహిళల కోసం తమ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్నరేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత గృహ విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, వడ్డీలేని రుణాలు వంటి ప్రజా సంక్షేమ పథకాలను వివరించారు.ముఖ్యమంత్రి విజన్‌తో హైదరాబాద్ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని స్పష్టం చేశారు.ఈ హాల్ నిర్మాణంలో ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని విజయలక్ష్మి గారు ఈ ప్రాజెక్టును పూర్తి చేయడం అభినందనీయమని తెలిపారు.ఈ సందర్భంగా మేయర్‌కు శాలువా కప్పి మంత్రి పొన్నం ప్రభాకర్ సత్కరించారు.మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ...10 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితమే ఈ ఎన్‌బీటీ నగర్ జి+2 మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్. ప్రజా ప్రభుత్వం సాకారంతో రూ.10 కోట్ల వ్యయంతో అన్ని హంగులతో ఈ సువిశాల ఫంక్షన్ హాల్‌ను నిర్మించుకున్నాం.అన్ని రకాల సామాజిక, ప్రభుత్వ, మహిళా, విద్యార్థి కార్యక్రమాలకు వేదికగా ఈ హాల్ ఉపయోగపడుతుంది.గ్రేటర్ హైదరాబాద్‌లో 15 లక్షల మందిని స్వయం సహాయక సంఘాల్లో చేర్చే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది.మహిళలు ఆర్థికంగా వారి కాళ్ల పై నిలబడేలా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు అమలు చేయనుందన్నారు.బంజారా హిల్స్ డివిజన్‌లో ఇటీవల రూ.10 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాం.అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజాసేవే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి



నిరంతరం కృషి చేస్తానని మేయర్ స్పష్టం చేశారు. ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ....పేద, మధ్య తరగతి ప్రజలు, మహిళలకు ఉపయోగపడేలా ఈ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ రూపకల్పన చేశారు.హైదరాబాద్ నగరంలో బస్తీల్లో ఇంత పెద్ద ఫంక్షన్ హాల్ ఇదే తొలిసారి అని పేర్కొన్నారు.డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ....బంజారాహిల్స్ డివిజన్ ఎన్‌బీటీ నగర్‌లో ఇంత పెద్ద మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ప్రారంభించడం సంతోషకరం.ఈ హాల్ నిర్మాణానికి ప్రత్యేక చొరవ తీసుకున్న డివిజన్ కార్పొరేటర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కి అభినందనలు.మేయర్, డిప్యూటీ మేయర్‌గా తాను ఐదేళ్లుగా అక్కాచెల్లెళ్ల మాదిరిగా కలిసి గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేశామని ఆమె తెలిపారు.

# జోగులాంబ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలి;ఎమ్మెల్యే

**ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా**
**బ్యూరో సిటి టైమ్స్ జనవరి 23**

జోగులాంబ అమ్మవారు బాల బ్రహ్మేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఇసుకసాంద్రతో వర్ధిల్లాలనివనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి బాల బ్రహ్మేశ్వర స్వామి జోగులాంబ అమ్మవారిని కోరుకున్నారు. శుక్రవారం వసంత పంచమి సందర్భంగా ఐదవ శక్తిపీఠమైన జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ వేద పండితులు ఎమ్మెల్యే కు ఆశీర్వాదాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో విశిష్టత గల జోగులాంబ అమ్మవారి కరుణాకటాక్షాలతో వనపర్తి నియోజకవర్గం లోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని MLA ఆయన ఆకాంక్షించారు





## సమాజానికి అవసర మైన చిత్రం



'ఆత్మన్యూనత భావనని అధిగమించి జీవితంలో ఎలా ముందడుగు వేయాలో చెప్పే స్ఫూర్తిదాయకమైన కథ ఇది. నీలో ఉన్న లోపం నీకు బలం కావాలి, దాన్ని స్వీకరించి ముందుకు వెళ్లాలని చెప్పగలిగే సినిమాలు మరిన్ని రావాలి, దానికి 'శ్రీ చిదంబరం గారు' పునాది కావాలని కోరుకుంటున్నా'' అన్నారు ప్రముఖ సంగీత దర్శకుడు, నటుడు ఆర్పీ పట్నాయక్. ఆయన ముఖ్య అతిథిగా 'శ్రీ చిదంబరం గారు' విడుదల తేదీ పోస్టర్ ఆవిష్కరణతోపాటు, చిత్రంలోని 'వెల్లేదారి లోన...' పాట విజయోత్సవం శుక్రవారం హైదరాబాద్‌లో జరిగింది. వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ఠ జంటగా నటించిన చిత్రమిది. వినయ్‌రత్నం దర్శకుడు. చింతా వినీషారెడ్డి, చింతా గోపాలకృష్ణారెడ్డి నిర్మాతలు. ఫిబ్రవ రి 6న వంశీ నందిపాటి చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సందర్భం గా ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ ''కీరవాణి ని ఒప్పించి ఇందులో పాట పాడించడంతోనే ఓ పెద్ద లక్ష్యాన్ని చేరుకుంది చిత్రబృందం. సమాజానికి ఎంతో అవసరమైన, స్ఫూర్తి దాయకమైన కథ ఇద''న్నారు. మా రెండో సినిమాలోనే కీరవాణి పాట పాడటం ఎంతో ఆనందంగా ఉందన్నారు సంగీత దర్శకులు చందు రవి.

## 'హ్యాపీరాజ్' ఆట



**పెళ్లి చేసుకుంటావా? అని అమ్మాయి అడగడమే ఆలస్యం... 'నేనుగనక నిన్ను పెళ్లి చేసుకుంటే ఈ ప్రపంచంలో నేనే హ్యాపీ' అంటూ ఎగిరి గంతేశాడు హ్యాపీరాజ్. కానీ అసలు ఆట ఆ తర్వాతే మొదలైంది. మరి వీరి పెళ్లి ఎలా జరిగిందో తెలియాలంటే 'హ్యాపీరాజ్' చూడాల్సిందే. జీవీ ప్రకాశ్‌కుమార్, శ్రీ గౌరిప్రియ జంటగా తెరకెక్కుతున్న చిత్రమిది. మారియా ఎలాంచెజియన్ దర్శకత్వం వహిస్తున్నారు. జైవర్ధన్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా తెలుగు ప్రచార చిత్రాన్ని ప్రముఖ కథానాయకుడు విజయ్ దేవరకొండ గురువారం విడుదల చేశారు.**

# అలాంటి సినిమాలు హీరోలతో మాత్రమే చేస్తారు: మాళవిక మోహనన్

గతేడాది విడుదలై సంచలనం సృష్టించిన సినిమాల్లో 'కొత్తలోక: చాప్టర్ 1' ఒకటి. చిన్న సినిమాగా విడుదలై సూపర్ హిట్‌గా నిలిచింది. తాజాగా మాళవిక మోహనన్ (Malavika Mohanan) ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇలాంటి సినిమాలను హీరోలతో చేయడానికి మాత్రమే నిర్మాతలు ఆసక్తి ప్రదర్శిస్తారని అన్నారు.

''మహిళా ప్రాధాన్యమున్న చిత్రాలకు కలెక్షన్లు రావని చాలా మంది నిర్మాతలు భావిస్తారు. అందుకే హీరోయిన్‌లు లీడ్‌రోల్ చేసే వాటిని అధిక బడ్జెట్‌తో తీసేందుకు ముందుకు రారు. మహిళా ప్రాధాన్యత ఉన్న చిత్రాలకు పెట్టుబడి పెట్టేందుకు ఎవరూ ఆసక్తి చూపరు.. అందుకే అవి తక్కువగా వస్తుంటాయి. వీటికి 'కొత్తలోక' సమాధానం చెప్పింది. యువ నటి ప్రధానపాత్రలో చేసిన ఆ చిత్రం రికార్డులు సృష్టించింది. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు చేసింది. కల్యాణి ప్రియదర్శన్ (Kalyani Priyadarshan) ఆ పాత్రకు న్యాయం చేస్తుందని దర్శకనిర్మాతలు నమ్మారు కాబట్టే ఆ చిత్రం అంతటి విజయాన్ని సొంతం చేసుకుంది'' అని మాళవిక అన్నారు.

గతేడాది ఆగస్టులో విడుదలైన 'కొత్తలోక: చాప్టర్ 1' అత్యధిక కలెక్షన్లు (రూ.300 కోట్లు+) రాబట్టిన మలయాళ సినిమాగా రికార్డు నెలకొల్పిన సంగతి తెలిసిందే. కల్యాణి ప్రియదర్శన్ ప్రధాన పాత్రలో డొమినిక్ అరుణ్ తెరకెక్కించిన ఈ సినిమా తెలుగులోనూ ఆదరణ సొంతం చేసుకుంది. ఇప్పుడు ఓటీటీ 'జియో హాట్‌స్టార్' (Jio Hotstar)లో స్ట్రీమింగ్ అవుతోంది.







## సరిపడే కథ వస్తే నేనూ... శ్రీవిష్ణు కలిసి నటిస్తాం!




''విజయం విలువ నాకు బాగా తెలుసు. నిర్మాత అనిల్ సుంకర నాకు ఓ గొప్ప విజయాన్నిచ్చారు. తదుపరి ఆయనతో చేయబోయే సినిమాకి రూపాయి కూడా తీసుకోను. హీరో... నిర్మాత కలిసి పనిచేస్తే ఎలాంటి ఫలితాలు వస్తాయో మేం చూపిస్తాం'' అన్నారు శర్వానంద్. ఆయన కథానాయకుడిగా నటించిన 'నారీ నారీ నడుమ మురారి' విజయోత్సవం ఇటీవల హైదరాబాద్‌లో జరిగింది. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమిది. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర సంయుక్తంగా నిర్మించారు. శర్వానంద్‌కు జోడీగా సంయుక్త, సాక్షి వైద్య నటించారు. ఈ విజయోత్సవానికి విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శర్వానంద్ మాట్లాడుతూ ''శ్రీవిష్ణు ఎంతో గొప్ప మనసుతో ఇందులో ఓ చిన్న పాత్రని చేశారు. సినిమానీ, స్నేహాన్ని నమ్మి ఒక హీరో చిన్న పాత్రలో నటించడం అనేది మామూలు విషయం కాదు. మా ఇద్దరికీ సరిపడే కథ వస్తే అనిల్ సుంకర నిర్మాణంలో కలిసి సినిమా చేస్తాం'' అన్నారు. ఈ విజయంతో మరింత బాధ్యత పెరిగిందని, తదుపరి సినిమా ఇంతకంటే ఉత్తమంగా ఉండేలా చూస్తామన్నారు నిర్మాత అనిల్ సుంకర. ఈ కార్యక్రమంలో చిత్రబృందంతోపాటు, దర్శకులు త్రినాథరావు నక్కిన, వశిష్ఠ, నిర్మాత రాజేశ్ దండా తదితరులు పాల్గొన్నారు.

## మాస్ కథతో... మార్చి నుంచే!

విజయవంతమైన 'వీరసింహా రెడ్డి' తర్వాత నందమూరి బాలకృష్ణ గోపీచంద్ మలినేని కలయికలో మరో చిత్రం రానున్న సంగతి తెలిసిందే. బాలకృష్ణ 111వ చిత్రంగా కొన్ని నెలల కిందటే ఆ ప్రాజెక్ట్‌ని అధికారికంగా ప్రకటించారు. ఇక సినిమా పట్టాలెక్కడమే తరువాయి అనుకున్న దశలో... బడ్జెట్ పరిమితుల దృష్ట్యా కథని మార్చాల్సి వచ్చింది. కొన్ని రోజులుగా మరో కథపై దర్శకుడు గోపీచంద్ మలినేని కసరత్తులు కొనసాగిస్తూ వచ్చారు. ఇటీవలే బాలకృష్ణకు ఆ కొత్త కథని చెప్పడం, ఆయన పచ్చజెండా ఊపడంతో సినిమా చిత్రీకరణకు చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. మాస్ యాక్షన్ కథతో, మార్చి నెల నుంచి సెట్స్‌పైకి వెళ్లనున్న ఆ సినిమాని వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మించనున్నారు. మొదట ఈ ప్రాజెక్ట్‌లో కథానాయికగా నయనతార పేరు వినిపించింది. కథ మారింది కాబట్టి, మరో కొత్త కథానాయికకు చోటు దక్కుతుందా లేక, నయనతారే నటిస్తుందా అనే విషయంలో స్పష్టత రావాలంటే ఇంకొన్నాళ్లు వేచి చూడాల్సిందే.



## పెద్ది ఫస్ట్ హాఫ్ ఫినిష్.. బుచ్చిబాబు జోరు మాములుగా లేదు!




**రామ్ చరణ్ హీరోగా చేస్తున్న లేటెస్ట్ సినిమా పెద్ది. సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు దర్శకత్వంలో ఈ సినిమా వస్తోంది. రామ్ చరణ్ హీరోగా చేస్తున్న ఈ సినిమాలో బాలీవుడ్ అందాల తార జాన్వీ కపూర్ హీరోయిన్ గా మెరువనున్నారు. అంతేకాదు ఈ సినిమాలో స్పెషల్ సాంగ్ కూడా ఉందట. వేగంగా షూటింగ్ జరుపుకుంటున్న పెద్ది సినిమా గురించి తాజాగా కీలక అప్డేట్ వచ్చింది. ఈ సినిమా ఫస్ట్ హాఫ్ పూర్తయిందట. మొదటి భాగాన్ని పూర్తిచేసి ఎడిటింగ్ కు పంపించారట. మరో నెల రోజుల్లోనే సెకండ్ హాఫ్ కూడా పూర్తి కాబోతున్నట్లు టాక్ నడుస్తోంది. మొత్తానికి మార్చి 27వ తేదీకి సినిమా రిలీజ్ చేసేందుకు బుచ్చిబాబు సిద్ధమవుతున్నారట. ఈ న్యూస్ ఇప్పుడు వైరల్ గా మారింది.**

**రామ్ చరణ్ హీరోగా చేస్తున్న పెద్ది స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో వస్తోంది. ఇందులో శివ రాజ్ కుమార్ స్పెషల్ రోల్ చేస్తున్నారు. జగపతిబాబు, బోమన్ ఇరానీ కనిపించనున్నారు. ఈ సినిమాలో చికిరి చికిరి అనే పాటను ఏఆర్ రెహమాన్ అద్భుతంగా తెరకెక్కించారు. ఈ పాట యూట్యూబ్ ఇప్పటికీ ట్రెండింగ్ లోనే ఉంది.**

## ఈసారైనా ఆస్కార్ వరించేనా?

**ఇటీవల ప్రకటించిన 98వ ఆస్కార్ అవార్డుల నామినేషన్ల జాబితాలో 'మార్టీ సుప్రీం' సినిమాతో ఉత్తమ నటుడిగా చోటు దక్కించుకున్నాడు హాలీవుడ్ నటుడు తిమోతీ చాలమేట్. ప్రతిష్ఠాత్మక ఆస్కార్ పురస్కారానికి నామినేట్ అవ్వడమే చాలనుకునేవారెందరో. అలాంటిది ఏకంగా మూడుసార్లు అకాడమీ అవార్డులకు నామినేట్ అయ్యాడు తిమోతీ. 30 ఏళ్లకే ఈ ఘనత సాధించిన నటుడిగా రికార్డు సృష్టించాడు. ఇంతకు ముందు 2017లో 'కాల్ మీ బై యువర్ నేమ్', 2024లో 'ఏ కంప్లీట్ అన్నోన్' చిత్రాలకు గానూ ఉత్తమ నటుడిగా నామినేట్ అయ్యాడు. పలు టెలివిజన్ సిరీస్‌లతో నటుడిగా ప్రయాణం మొదలుపెట్టి 'మెన్, విమెన్ అండ్ చిల్డ్రన్'తో సినీరంగ ప్రవేశం చేసిన అతడు.. ప్రేక్షకాదరణ పొందిన 'ఇంటర్‌స్టెల్లర్' చిత్రంతో మరో మెట్టు ఎక్కాడు. రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కిన 'కాల్ మీ బై యువర్ నేమ్' చిత్రంతో అంతర్జాతీయంగా క్రేజ్ సంపాదించుకున్నాడు. పలు విభాగాల్లో ఆస్కార్ అవార్డులు సొంతం చేసుకున్న 'డ్యూన్' చిత్రంలో కథానాయకుడీయన. ప్రస్తుతం 'డ్యూన్ 3'లో నటిస్తున్నాడు. ఈసారి ఆస్కార్ బరిలో తిమోతీ నటించిన 'మార్టీ సుప్రీం' చిత్రం తొమ్మిది విభాగాల్లో నామినేట్ అయింది**



## భర్త అహంకారం.. భార్య ప్రతీకారం

ఓం శాంతి శాంతి శాంతిః' చిత్రంతో థియేటర్లలో వినోదాలు పంచనున్నారు తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా. ఈ ఇద్దరూ జంటగా నటించిన ఈ సినిమాని ఏఆర్ సజీవ్ తెరకెక్కించారు. ఎస్ ఒరిజినల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్ సంస్థలు నిర్మించాయి. బ్రహ్మానందం, బ్రహ్మాజీ, సురభి ప్రభావతి తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఈ నెల 30న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే హీరో విజయ్ దేవరకొండ శుక్రవారం ఈ చిత్ర ట్రైలర్‌ని విడుదల చేశారు. తనపై పెత్తనం చెలాయించే భర్తకి ఓ భార్య ఎలా బుద్ధి చెప్పింది.. అతడి అహంకారాన్ని ఎలా అణిచింది అనే నేపథ్యంలో సాగే కథ ఇది. దీన్ని గోదావరి జిల్లాల నేపథ్యం నుంచి చెప్పడం ఈ కథకు కొత్తదనాన్ని అద్దింది. ఓంకార్ నాయుడుగా తరుణ్ భాస్కర్ పాత్రని తీర్చిదిద్దిన తీరు.. ఈషాతో తన కెమిస్ట్రీ, వీళ్లిద్దరి మధ్య తలెత్తే సంఘర్షణ ఆసక్తిరేకెత్తించేలా ఉన్నాయి. ''మన గోదారోళ్లకి ఎటకారాలు సూటయినట్టు.. ప్రతీకారాలు సూటవ్వవురా'' అంటూ ట్రైలర్‌లో హీరోకి బ్రహ్మాజీ ఇచ్చే సలహా నవ్వులు పూయించింది.



# మెడికల్ సీటు.. 'దివ్యాంగుల కోటా' కోసం.. పాదం నరుక్కున్న విద్యార్థి



(మొదటి పేజీ తరువాయి....)

ఇందుకోసం తన పాదాన్నే నరుక్కున్నాడు. చివరకు అతడి ప్రయత్నం బెడిసికొట్టడంతో పోలీసు కేసు ఎదుర్కొనే పరిస్థితి వచ్చింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని జౌన్‌పుర్‌కు చెందిన సూరజ్ భాస్కర్ (20) ఇటీవల తీవ్రంగా గాయపడ్డాడు. గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి పారిపోయారని, పాదం తెగిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడని అతడి సోదరుడు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులకు.. సూరజ్ ఇచ్చిన వాంగ్మూలంలో అనేక లోపాలు కనిపించాయి. అతడి ఫోన్‌ను పరిశీలించగా.. అందులో ఓ మహిళ నంబర్ తొలగించి ఉండటం మరిన్ని అనుమానాలకు తావిచ్చింది. అతడి డైరీలోనూ "2026లో నేను డాక్టర్ అవుతాను" అని రాసి ఉండడంతో ఆ దిశగా దర్యాప్తు కొనసాగించిన అధికారులకు షాకింగ్ విషయం తెలిసింది. వైద్య విద్య ప్రవేశ పరీక్ష (NEET)ను రెండు సార్లు రాసిన సూరజ్.. అర్హత సాధించలేకపోయాడు. దీంతో తీవ్ర ఒత్తిడికి లోనై ఎలాగైనా సీటు పొందాలని భావించాడు. దివ్యాంగుల కోటాలో తేలికగా సీటు సాధించవచ్చని అనుకున్నాడు. ఇందుకోసం ఓ పాదాన్ని తొలగించుకున్నాడు. ప్రమాదంలో ఇదంతా జరిగిందని నమ్మించేందుకు.. గుర్తుతెలియని దుండగులు దాడి చేశారనే కట్టుకథ చెప్పినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. దీంతో అతడిపై ఏయే సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలనే దానిపై న్యాయ సలహా తీసుకుంటున్నట్లు స్థానిక పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం అతడు ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు

# ప్రిక్వార్టర్స్‌లో అల్కరాస్



ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో అగ్రశ్రేణి ఆటగాడు కార్లోస్ అల్కరాస్ జోరు కొనసాగుతోంది. అతను అలవోకగా ప్రిక్వార్టర్స్‌కు దూసుకెళ్లాడు. జ్వెరెవ్, మెద్వెదెవ్ సైతం ముందంజ వేశారు. మహిళల్లో సబలెంకా ప్రిక్వార్టర్స్ చేరడానికి చెమటోడ్చగా.. కొకో గాఫ్ సైతం మూడో రౌండ్ దాటింది. కెరీర్ గ్రాండ్‌స్లామ్‌పై గురిపెట్టిన స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాస్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ప్రిక్వార్టర్స్‌కు దూసుకెళ్లాడు. పురుషుల సింగిల్స్ మూడో రౌండ్లో ఈ టాప్ సీడ్ ఆటగాడు 62, 64, 61తో కొరెంటిన్ మౌటెట్ (ఫ్రాన్స్)ను ఓడించాడు. ఈ మ్యాచ్‌లో ఆరంభం నుంచే అల్కరాస్ జోరు సాగింది. రెండో గేమ్‌లోనే మౌటెట్ సర్వీస్ బ్రేక్ అయింది. 51తో ఆధిక్యంలో నిలిచిన అల్కరాస్ తేలిగ్గా తొలి సెట్ గెలిచాడు. రెండో సెట్ ఆట కూడా ఆరంభంలో మొదటి సెట్‌నే తలపించినా.. తర్వాత మౌటెట్ పుంజుకున్నాడు. తెలివైన నెట్ గేమ్‌తో అదరగొట్టిన ఈ ఫ్రాన్స్ కుర్రాడు.. 13తో వెనుకబడ్డ దశ నుంచి 33తో స్కోరు సమం చేశాడు. కానీ తొమ్మిదో గేమ్‌లో బ్రేక్ సాధించిన అల్కరాస్.. ఆపై సెట్ నెగ్గి ఆధిక్యాన్ని రెట్టింపు చేసుకున్నాడు. మూడో సెట్లో అల్కరాస్ జోరు ముందు మౌటెట్ ఏమాత్రం నిలవలేకపోయాడు. 40తో నిలిచిన అల్కరాస్.. అదే ఊపులో సెట్‌తో పాటు మ్యాచ్‌ను కైవసం చేసుకున్నాడు. మ్యాచ్‌లో అల్కరాస్ 3 ఏస్‌లు, 30 విన్నర్లు కొట్టాడు. మూడో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ), ఆరో సీడ్ డిమెనార్ (ఆస్ట్రేలియా), పదకొండో సీడ్ మెద్వెదెవ్ (రష్యా) కూడా ప్రిక్వార్టర్స్‌లో అడుగుపెట్టారు. మూడో రౌండ్లో జ్వెరెవ్ 75, 46, 63, 61తో నోరి (బ్రిటన్)పై, మెద్వెదెవ్ 67 (57), 46, 75, 60, 63తో మెరోజ్‌సన్ (హంగేరి)పై గెలిచారు. డిమెనార్ 63, 64, 75తో తియాఫో (అమెరికా) పోరాటానికి తెరదించాడు. బబ్లిక్ (కజకిస్థాన్) 76 (74), 76 (75), 64తో ఎచెవరీ (అర్జెంటీనా)పై, తియాన్ (అమెరికా) 76 (119), 64, 62తో బోర్జెస్ (పోర్చుగీస్)పై గెలిచి ప్రిక్వార్టర్స్‌లోకి అడుగుపెట్టారు. 13వ సీడ్ రుబ్లెవ్ (రష్యా) 36, 67 (47), 36తో సెరుండోలో (అర్జెంటీనా) చేతిలో కంగుతిన్నాడు. టామీ పాల్ (అమెరికా) 61, 61తో ఆధిక్యంలో ఉన్న సమయంలో ప్రత్యర్థి దేవిడోవిచ్ (స్పెయిన్) గాయంతో తప్పుకొన్నాడు.

**సబలెంకా కాస్త కష్టంగా..:** మహిళల సింగిల్స్‌లో టైటిల్ ఫేవరెట్ అర్యానా సబలెంకా (బెలారస్) ప్రిక్వార్టర్స్‌లోకి ప్రవేశించింది. ఈ టాప్ సీడ్ క్రీడాకారిణి కాస్త కష్టంగా మూడో రౌండ్‌ను అధిగమించింది. సబలెంకా 76 (74), 76 (97)తో పొటపోవా (ఆస్ట్రియా)ను ఓడించింది. రెండు సెట్లు టైబ్రేకర్‌లోనే ఫలితం తేలిన ఈ మ్యాచ్.. రెండు గంటలకు పైగా సాగింది. తొలి సెట్లో ఆరంభంలో సబలెంకానే ఆధిపత్యం ప్రదర్శించింది. 20తో ఆధిక్యంలో నిలిచింది. కానీ పొటపోవా వెంటనే పుంజుకుంది. మూడో గేమ్‌లో సబలెంకా సర్వీస్ బ్రేక్ చేసి.. ఆపై 22తో స్కోరు సమం చేసింది. ఇద్దరూ తగ్గకపోవడంతో సెట్ టైబ్రేకర్‌కు మళ్లింది. టైబ్రేకర్‌లో 30తో ఆధిక్యంలో నిలిచిన సబలెంకా.. అదే జోరుతో సెట్ గెలిచింది. రెండో సెట్లో సబలెంకా దూకుడుగా ఆడింది. 40తో నిలిచిన ఆమె.. తేలిగ్గా సెట్‌తో పాటు మ్యాచ్‌ను గెలిచేలా కనిపించింది. అయితే పొటపోవా మళ్లీ పుంజుకుంది. 6, 8 గేమ్‌లలో బ్రేక్‌లు సాధించి 44తో స్కోరు సమం చేసింది. ఇద్దరూ జోరు కొనసాగించడంతో టైబ్రేకర్ తప్పలేదు. టైబ్రేకర్‌లోనూ ఆట హోరాహోరీగా సాగింది. స్కోరు 77తో సమంగా ఉన్నప్పుడు రెండు వరస పాయింట్లు సాధించిన సబలెంకా.. మ్యాచ్‌ను గెలుచుకుంది. సబలెంకా 3 ఏస్‌లతో పాటు 34 విన్నర్లు కొట్టింది. నాలుగుసార్లు ప్రత్యర్థి సర్వీస్ బ్రేక్ చేసింది.

**గాఫ్ ముందుకు:** మూడో సీడ్ కొకో గాఫ్ (అమెరికా), ఎనిమిదో సీడ్ ఆండ్రీవా (రష్యా), పన్నెండో సీడ్ స్వితోలినా (ఉక్రెయిన్) ముందంజ వేశారు. గాఫ్ 36, 60, 63తో బాప్టిస్ట్ (అమెరికా)పై, ఆండ్రీవా 63, 64తో రూజ్ (రొమేనియా)పై గెలవగా.. స్వితోలినా 76 (74), 63తో ష్నైడర్ (రష్యా)ను ఓడించింది. ఏడో సీడ్ పావోలిని (ఇటలీ), 14వ సీడ్ టౌసన్ (డెన్మార్క్) ఇంటిముఖం పట్టారు. పావోలిని 26, 67 (37)తో జొవిచ్ (అమెరికా) చేతిలో ఓడగా.. టౌసన్ 67 (57), 75, 36తో ఎంబాకో (కెనడా)కు తలొంచింది. పుటింట్సెవా (కజకిస్థాన్) 63, 67 (37), 63తో సోన్మెజ్ (తుర్కియే)ను ఓడించగా.. ముచోవా 61, 61తో లినెట్ (పోలెండ్)ను చిత్తు చేసింది.

# ఛేదించేశారు

**సూర్య, ఇషాన్ మెరుపులు**
**భారత్‌దే రెండో టీ20**
**సూర్యకుమార్ 82 నాటౌట్**

న్యూజిలాండ్‌తో రెండో టీ20.. భారత్ లక్ష్యం 209.. రెండు ఓవర్లకు స్కోరు 2/6. సంజు శాంసన్ తొలి ఓవర్లోనే ఔట్ కాగా.. గత మ్యాచ్‌లో మెరిసిన అభిషేక్ శర్మ డకౌట్ అయ్యాడు. ఈ స్థితిలో ఉన్న జట్టు 16వ ఓవర్లోనే లక్ష్యాన్ని అందుకుంటుందని ఎవరైనా అనుకుంటారా? కానీ రాయ్‌పుర్‌లో టీమ్‌ఇండియా ఆ అద్భుతమే చేసింది. కెప్టెన్ సూర్యకుమార్, ఇషాన్ కిషన్, శివమ్ దూబె సిక్సర పిడుగుల్లా చెలరేగడంతో భారీ లక్ష్యాన్ని ఊదేసింది. అయిదు టీ20ల సిరీస్‌లో 20తో ఆధిక్యంలో నిలిచింది. న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో భారత్ చెలరేగిపోతోంది. బ్యాట్‌తో మెరిసిన సూర్యసేన రెండో టీ20లో 7 వికెట్ల తేడాతో కివీస్‌ను చిత్తు చేసింది. శుక్రవారం మొదట కివీస్ 6 వికెట్లకు 208 పరుగుల భారీ స్కోరు చేసింది. శాంట్నర్ (47 నాటౌట్; 27 బంతుల్లో 6×4, 1×6), రచిన్ రవీంద్ర (44; 26 బంతుల్లో 2×4, 4×6) సత్తా చాటారు. కుల్‌దీప్ 2 వికెట్లు తీశాడు. సూర్యకుమార్ (82 నాటౌట్; 37 బంతుల్లో 9×4, 4×6), ఇషాన్ కిషన్ (76; 32 బంతుల్లో 11×4, 4×6), శివమ్ దూబె (36 నాటౌట్; 18 బంతుల్లో 1×4, 3×6) చెలరేగడంతో భారత్ 15.2 ఓవర్లలో 3 వికెట్లే కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. మూడో టీ20 ఆదివారం జరగనుంది.

**ఇషాన్ మొదలెడితే.. సూర్య అందుకున్నాడు....:** రెండేళ్ల విరామం తర్వాత భారత జట్టులోకి వచ్చి, తొలి టీ20లో విఫలమైన ఇషాన్ కిషన్.. రెండో టీ20లో అదరగొట్టాడు. భారీ ఛేదనలో భారత్ ఆరంభంలోనే సంజు శాంసన్ (6), అభిషేక్ శర్మ (0) వికెట్లు కోల్పోయినా.. ఇషాన్ తగ్గలేదు. ఫౌక్స్ వేసిన మూడో ఓవర్లో అతడు చెలరేగిపోయాడు. ఇషాన్ 3 ఫోర్లు, ఓ సిక్స్ కొట్టడంతో ఆ ఓవర్లో 24 పరుగులు వచ్చాయి. శాంట్నర్ ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లు కొట్టిన ఇషాన్.. 21 బంతుల్లోనే అర్ధసెంచరీ అందుకున్నాడు. అర్ధసెంచరీ తర్వాతా అతడి బాదుడు కొనసాగింది. మరోవైపు గత మ్యాచ్‌లో ఓ మోస్తరు ఇన్నింగ్స్‌తో ఫామ్ అందుకున్న సూర్యకుమార్ కూడా మెరుపులు మెరిపించాడు. ఫౌక్స్ వేసిన తొమ్మిదో ఓవర్లో అతడు 4 ఫోర్లు, ఓ సిక్స్ బాదడంతో ఏకంగా 25 పరుగులు వచ్చాయి. ఈ స్థితిలో ఇషాన్‌ను సోధి ఔట్ చేసి కివీస్‌కు బ్రేక్ ఇచ్చాడు. అయినా ఆ జట్టుకు ఉపశమనం లేకుండా పోయింది. సూర్యతో పాటు శివమ్ దూబె సైతం భారీ షాట్లకు దిగడంతో భారత్ 13 ఓవర్లకు 178/3తో లక్ష్యం దిశగా దూసుకెళ్లింది. సూర్యదూబె మెరుపులతో సమీకరణం (42 బంతుల్లో 31) అందుబాటులోకి వచ్చింది. భారత్ 28 బంతులు మిగిలుండగానే విజయాన్ని అందుకుంది. న్యూజిలాండ్ ఫీల్డర్ల వైఫల్యం కూడా టీమ్‌ఇండియాకు కలిసొచ్చింది.

**శాంట్నర్, రచిన్ మెరుపులు....:** టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కివీస్.. ఆరంభం నుంచే ఎదురుదాడికి దిగింది. అర్ష్‌దీప్‌ను లక్ష్యంగా చేసుకున్న కివీస్ ఓపెనర్లు అతడు వేసిన తొలి రెండు ఓవర్లలో 18 పరుగుల చొప్పున ఏకంగా 36 పరుగులు రాబట్టారు. 3 ఓవర్లకు కివీస్ 43/0తో నిలిచింది. ఈ స్థితిలో నాలుగో ఓవర్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసిన హర్షిత్ రాణా.. డెవాన్ కాన్వే (19; 9 బంతుల్లో 3×4, 1×6)ను ఓ స్లో బంతితో పెవిలియన్ చేర్చాడు. ఈ ఓవర్ మెయిడెన్ కూడా కావడం విశేషం. తర్వాతి ఓవర్లోనే మరో ఓపెనర్ టిమ్ సీఫర్ట్ (24; 13 బంతుల్లో 5×4)ను వరుణ్ బుట్టలో వేయడంతో కివీస్‌కు మరోఎదురుదెబ్బ తగిలింది. వికెట్లు పడినా రచిన్ రవీంద్ర దూకుడుగా ఆడాడు. హర్షిత్ వేసిన ఆరో ఓవర్లో అతడు రెండు సిక్స్‌లు, ఓ ఫోర్ కొట్టాడు. ఆ తర్వాతా రచిన్ జోరు కొనసాగింది. దీంతో 8 ఓవర్లకు 84/2తో కివీస్ బలమైన స్థితిలో నిలిచింది. కుల్‌దీప్ ఓవర్లో సిక్స్, రెండు ఫోర్లు కొట్టి జోరు మీద కనిపించిన ఫిలిప్స్ (19; 13 బంతుల్లో 2×4, 1×6).. అదే ఓవర్లో ఔటయ్యాడు. మిచెల్ (18; 11 బంతుల్లో 3×4), రచిన్ ఓవర్ తేడాతో పెవిలియన్ చేరడంతో 13 ఓవర్లకు కివీస్ 132/5తో నిలిచింది. భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పరుగుల వేగం తగ్గింది. ఆ జట్టు 17 ఓవర్లకు 161/6తో నిలిచింది. ఈ స్థితిలో 18వ ఓవర్లో శాంట్నర్ సిక్స్, రెండు ఫోర్లు బాది స్కోరు పెంచాడు. అతడితో పాటు ఫౌక్స్ (15 నాటౌట్; 8 బంతుల్లో 2×4, 1×6) దూకుడుగా ఆడడంతో కివీస్ భారీ స్కోరు చేసింది. ఆఖరి ఓవర్ చివరి రెండు బంతులను ఫౌక్స్ 6, 4 బాది స్కోరును 200 దాటించాడు. అర్ష్‌దీప్ (0/53) భారీగా పరుగులు ఇచ్చుకున్నాడు. భారత్ ఈ మ్యాచ్‌లో బుమ్రాకు విశ్రాంతినిచ్చి హర్షిత్ రాణాను ఆడించింది. గాయపడ్డ అక్షర్ స్థానంలో కుల్‌దీప్ జట్టులోకి వచ్చాడు.





**వేగవంతమైన ఛేదన ....** 209 పరుగుల లక్ష్యాన్ని భారత్ 15.2 ఓవర్లలోనే అందుకుంది. టీ20 చరిత్రలో 200 పైచిలుకు లక్ష్యాల్లో ఇదే వేగవంతమైన ఛేదన. గత ఏడాది న్యూజిలాండ్‌పై పాకిస్థాన్ 205 పరుగులను 16 ఓవర్లలో ఛేదించిన రికార్డు బద్దలైంది.

**ఫౌక్స్.. కోరుకోని రికార్డు ....** న్యూజిలాండ్ పేసర్ జాక్ ఫౌక్స్ పేలవ రికార్డు మూటగట్టుకున్నాడు. అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లో 3 ఓవర్లలో అత్యధిక ఎకానమీ నమోదు చేసిన బౌలర్‌గా నిలిచాడు. సెర్బియా స్పిన్నర్ డిజిజా (బల్గేరియాపై 3 ఓవర్లలో 63 పరుగులు, 21 ఎకానమీ) పేరిట ఉన్న రికార్డును ఫౌక్స్ బద్దలు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో అతడు 3 ఓవర్లలో ఏకంగా 67 పరుగులు (22.3 ఎకానమీ) సమర్పించుకున్నాడు. వరుసగా మూడు ఓవర్లలో అతను 24, 25, 18 పరుగులు ఇచ్చుకున్నాడు.

**న్యూజిలాండ్ ఇన్నింగ్స్: కాన్వే (సి) హార్దిక్ (బి) హర్షిత్ 19; సీఫర్ట్ (సి) కిషన్ (బి) వరుణ్ 24; రచిన్ (సి) అర్ష్‌దీప్ (బి) కుల్‌దీప్ 44; ఫిలిప్స్ (సి) హార్దిక్ (బి) కుల్‌దీప్ 19; మిచెల్ (సి) హార్దిక్ (బి) దూబె 18; చాప్‌మన్ (సి) అభిషేక్ (బి) హార్దిక్ 10; శాంట్నర్ నాటౌట్ 47; ఫౌక్స్ నాటౌట్ 15; ఎక్స్‌ట్రాలు 12 మొత్తం: (20 ఓవర్లలో 6 వికెట్లకు) 208; వికెట్ల పతనం: 143, 243, 398, 4125, 5129, 6161; బౌలింగ్: అర్ష్‌దీప్ 40530; హార్దిక్ 30251; హర్షిత్ 31351; వరుణ్ 40351; కుల్‌దీప్ 40352; అభిషేక్ 10120; దూబె 1071**

**భారత్ ఇన్నింగ్స్: శాంసన్ (సి) రచిన్ (బి) హెన్రీ 6; అభిషేక్ (సి) కాన్వే (బి డఫీ 0; కిషన్ (సి) హెన్రీ (బి) సోధి 76; సూర్య 82 నాటౌట్; శివమ్ దూబె నాటౌట్ 36; ఎక్స్‌ట్రాలు 9; మొత్తం: (15.2 ఓవర్లలో 3 వికెట్లకు) 209; వికెట్ల పతనం: 16, 26, 3128; బౌలింగ్: హెన్రీ 30411; డఫీ 40381; ఫౌక్స్ 30670; శాంట్నర్ 20270; ఇష్ సోధి 30341; మిచెల్ 0.2020**

# సింధు, లక్ష్యసేన్ పరాజయం



జకార్తా: ఇండోనేసియా మాస్టర్స్ ప్రపంచ టూర్ సూపర్ 500 టోర్నీలో భారత్ పోరాటం ముగిసింది. స్టార్ షట్లర్లు పి.వి.సింధు, లక్ష్యసేన్‌లకు క్వార్టర్‌ఫైనల్లో చుక్కెదురైంది. శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ పోరులో సింధు 1321, 1721తో చెన్ యుఫెయ్ (చైనా) చేతిలో పరాజయం పాలైంది. 42 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో సింధుపై పైచేయి సాధించిన చెన్.. భారత క్రీడాకారిణిపై తన గెలుపోటముల రికార్డును 86తో మరింత మెరుగుపరుచుకుంది. చివరిసారి 2019లో చెన్‌పై సింధు గెలిచింది. పురుషుల సింగిల్స్ క్వార్టర్స్‌లో లక్ష్యసేన్ 1821, 2022తో పనిచాఫాన్ (థాయ్‌లాండ్) చేతిలో ఓడాడు. 21 ఏళ్ల పనిచాఫాన్ ప్రిక్వార్టర్స్‌లో పారిస్ ఒలింపిక్ కాంస్య పతక విజేత లీ జియా (మలేసియా)ను చిత్తుచేశాడు.

# ఆ భయం వల్లే టైటిల్ రాలేదేమో



2011 తర్వాత 2024 వరకు భారత జట్టు ప్రపంచకప్ గెలవకపోవడానికి ఆటగాళ్లలో నెలకొన్న వైఫల్య భయం ప్రధాన కారణం కావొచ్చని మాజీ కెప్టెన్ రోహిత్‌శర్మ అన్నాడు. మహేంద్రసింగ్ ధోని సారథ్యంలో 2011లో వన్డే ప్రపంచకప్ గెలిచిన భారత్.. ఆ తర్వాత సాధించిన టైటిల్ 2024లో రోహిత్ సారథ్యంలో సాధించిన టీ20 ప్రపంచకప్పే. "కెరటం ఎప్పుడూ కిందకే ఉండదు. ఏదో ఒక సమయంలో పైకి లేస్తుంది. కానీ అందుకు 13 ఏళ్లు పడుతుందని అస్సలు ఊహించలేదు. 2011లో కప్ గెలిచాం. 2024లో మళ్లీ నెగ్గాం. మొత్తం 13 ఏళ్లు పట్టింది. 2013లో ఛాంపియన్స్ ట్రోఫీ సాధించాం. సాంకేతికంగా ఐసీసీ ట్రోఫీ గెలవడానికి 11 ఏళ్లు పట్టినట్లు. అయినా 11 ఏళ్లు చాలా సుదీర్ఘ సమయమే. మేమెప్పుడు సరైన దిశలోనే ప్రయాణిస్తున్నామని నమ్మాం. కానీ దురదృష్టవశాత్తు ఏదో లోపించింది. బహుశా మా అందరిలోకి వైఫల్యం గురించిన భయం చొరబడిందేమో అనిపించింది. అది నిజం కావొచ్చు.. కాకపోవచ్చు. కానీ అదే నా భావన" అని రోహిత్ వివరించాడు.

# బంగ్లాకు ఐసీసీ మరో షాక్

దిల్లీ: టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌ల వేదిక మార్పు విషయంలో ఐసీసీతో తలపడిన బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ)కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బీసీబీ విజ్ఞప్తిని ఇప్పటికే తిరస్కరించిన ఐసీసీ ఆ దేశానికి మరోసారి షాకిచ్చింది. భారత్‌లోనే తమ మ్యాచ్‌లను నిర్వహించాలన్న ఐసీసీ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బీసీబీ దాఖలు చేసిన అప్పీల్‌ను ఐసీసీ వివాద పరిష్కార కమిటీ (డీఆర్‌సీ) తోసిపుచ్చింది. తమ పరిధిలోకి రాని అంశంపై విచారణ జరపలేమని డీఆర్‌సీ కమిటీ స్పష్టం చేసింది. అంతర్జాతీయ క్రికెట్ మండలి నియమావళి, డీఆర్‌సీ నిబంధనల ప్రకారం ఐసీసీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ తీసుకున్న నిర్ణయాలపై అప్పీల్‌ను విచారించే అధికారం కమిటీకి లేదు. అంతకుముందు జరిగిన ఓటింగ్‌లో ఐసీసీ బోర్డు సభ్యులు 142 మెజారిటీతో భారత్‌లోనే బంగ్లా మ్యాచ్‌లు నిర్వహించాలని తీర్మానించారు. డీఆర్‌సీ నిర్ణయం నేపథ్యంలో చివరి అస్త్రంగా స్విట్జర్లాండ్‌లోని కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ (సీఏఎస్)ను ఆశ్రయించాలని బీసీబీ భావిస్తోంది. బీసీబీ తీరు మారకపోవడం, టోర్నీకి సమయం దగ్గరపడడంతో బంగ్లా జట్టు స్థానంలో స్కాట్లాండ్‌ను ఆడించాలని ఐసీసీ దాదాపుగా ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. దీనిపై శనివారం అధికారికంగా ప్రకటన వెలువడే అవకాశముంది.